




# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 23-05-2023 సంపుటి : 04 సంచిక : 232 పేజీలు : 4 వెల : రూ

# మచిలీపట్నం పోర్ట్ నిర్మాణ పనులను ప్రారంభించిన సీఎం జగన్

**పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.5,156 కోట్ల వ్యయంతో చేపట్టనున్న "మచిలీపట్నం పోర్టు**
**పోర్టు రాకతో వాణిజ్య కార్యకలాపాల విస్తరణ**
**ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల మందికి ఉపాధి**
**24?30 నెలల్లో పూర్తిచేయాలని లక్ష్యం**





మచిలీపట్నంకృష్ణా జిల్లాలోని బందరు పోర్టుకు ముచ్చటగా మూడోసారి శంకుస్థాపన జరిగింది. సీఎం జగన్ గంగమ్మకు పూజ అనంతరం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. పోర్టు నిర్మాణ ప్రదేశంలో పైలాన్ను ఆవిష్కరించారు. ×2008లో తొలిసారి : బందరు పోర్టు నిర్మాణానికి 2008 ఏప్రిల్ 23న అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిన కరగ్రహారం పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం దగ్గర మొదటి సారి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. అదే పోర్టుకు తెదేపా ప్రభుత్వ హయాంలో 2019 ఫిబ్రవరి 7న మేకవానిపాలెం దగ్గర చంద్రబాబు రెండో సారి శంకుస్థాపన చేశారు. అప్పుడూ వివిధ కారణాలతో పోర్టు నిర్మాణ పనులు మొదలు కాలేదు. 75 ఏళ్లలో ఆరు, ఈ నాలుగేళ్లలో నాలుగు : స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో రాష్ట్రంలో కేవలం ఆరు పోర్టులు కడితే, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నవశకానికి నాంది పలుకుతూ అధికారంలోకి వచ్చిన కేవలం నాలుగేళ్లలోపే మరో నాలుగు పోర్టుల నిర్మాణానికి సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. ఇప్పటికే రామాయపట్నం, కాకినాడ గేట్వే పోర్టుల్లో పనులు శరవేగంగా జరుగుతుండగా, మూలపేట పోర్టు పనులు కూడా ఇటీవలే ప్రారంభమయ్యాయి. ఇక సోమవారం నుంచి ఈ జాబితాలో మచిలీపట్నం పోర్టు కూడా చేరనుందని అన్నారు. 25వేల మంది ఉపాధి : 35.12 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో రెండు జనరల్ కార్గోకు, ఒకటి బొగ్గుకు, మరొకటి మల్టీపర్పస్?కంటైనర్తో ఎగుమతి, దిగుమతులకు ఉపయోగపడేలా మొత్తం నాలుగు బెర్తులతో మచిలీపట్నం పోర్టును 24?30 నెలల్లో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పోర్టు పనుల పూర్తితో ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల మందికి ఉపాధి లభించ నుంది. వాణిజ్య కార్యకలాపాలు విస్తరించేకొద్దీ 16 బెర్తులతో 116 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో పోర్టును విస్తరించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. ఇక ఈ పోర్టు ద్వారా రాష్ట్రంలోని గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణలోని ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్, నల్గొండ, వరంగల్ జిల్లాలకు ఎరువులు, బొగ్గు, వంటనూనె, కంటైనర్ల దిగుమతులు, వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్, సిమెంట్ క్లింకర్, గ్రానైట్, ముడి ఇనుము ఎగుమతులకు వేదికగా మారనుంది. సుమారు రూ.16,000 కోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడ గేట్వే, మూలపేట పోర్టుల నిర్మాణాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 75 వేల మందికి ఉపాధి లభించనుంది. తొలి ఏడాదే కార్పొరేషన్, పరిపాలనా అనుమతులు : తూర్పు తీరంలో ఆంగ్లేయులతో పాటు డచ్, పోర్చుగీస్ వారికి సైతం వ్యాపార కేంద్రంగా మచిలీపట్నం పోర్టు విలసిల్లింది. వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే పోర్టు నిర్మాణానికి 2020 ఫిబ్రవరి 4న మచిలీపట్నం పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక సంస్థ ఏర్పాటు.. రూ.5,156 కోట్లతో పోర్టు నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న పోర్టు నిర్మాణానికి కీలకమైన పర్యావరణ అనుమతులు, ఏప్రిల్ 13న కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, 2023 మార్చిలో 1,923 ఎకరాల భూసేకరణ పూర్తయిన తర్వాత ఇవాళ పోర్టు నిర్మాణ పనులు సీఎం జగన్ ప్రారంభించారు. ఆగ్నేయాసియాకు ముఖద్వారంగా 974 కి.మీ తీరంతో దేశంలోనే రెండో అతిపెద్ద సముద్ర తీరంగల రాష్ట్రంలో ప్రస్తుతమున్న ఆరు పోర్టులకు అదనంగా ఏపీ మారిటైమ్ బోర్డు నాలుగు పోర్టులను అభివృద్ధి చేస్తోంది . ఇప్పటికే ఉన్న విశాఖపట్నం మేజర్ పోర్టు, ఐదు నాన్ మేజర్ పోర్టుల ద్వారా ఏటా 320 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యాన్ని రాష్ట్రం కలిగి ఉంది. కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల ద్వారా 2025?26 నాటికి అదనంగా మరో 110 మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పారిశ్రామికాభివృద్ధి, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిచ్చేలా కొత్తగా నిర్మిస్తున్న మచిలీపట్నం పోర్టు సమీపంలో పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు 4,000 ఎకరాల సాల్ట్ భూములను ప్రభుత్వం గుర్తించింది. తీర ప్రాంతం మరియు పోర్టు పరిసర ప్రాంతాల పారిశ్రామికీకరణ దిశగా అడుగులు వేయడంతో పాటు పోర్టు అనుసంధానిత లాజిస్టిక్స్ ఏర్పాటు ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు అవకాశం లభించనుంది.

## ఎమ్మెల్యే పేర్ని నాని కీలక వ్యాఖ్యలు

**రాజకీయాలకు గుడ్బై చెబుతున్నట్లు సూచన**



మచిలీపట్టణం,మే22(ఆర్ఎన్ఎ):మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే పేర్ని నాని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నట్టు సంకేతాలు ఇచ్చారు. సీఎం జగన్ సమక్షంలోనే ఆయన ఈ కామెంట్స్ చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. బందరు పోర్టు పనులకు ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆ సభలో మాట్లాడిన పేర్ని నాని తన రాజకీయ జీవితంపై కామెంట్స్ చేశారు. నాని మాట్లాడుతున్న టైంలో సమయం మించిపోతుందని వెనుక ఉన్న లీడర్ చెప్పారు. దీంతో ఆయన నువ్వు ఎంత గిల్లినా నేను తగ్గబోనని... మాట్లాడి తీరుతానని అన్నారు. అందుకే రిటైర్ అవుతున్నానంటూ ప్రకటించేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి బందరుకు పూర్వ వైభవం తీసుకొస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు. బందరు పోర్టు నిర్మాణపనులను ప్రారంభించేందుకు సీఎం జగన్ మచిలీపట్నం వచ్చిన క్రమంలో భారత్ స్కౌట్స్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన బహిరంగం సభలో పేర్ని నాని ప్రసంగించారు.

## మోడీకి ఫిజీ అత్యున్నత పురస్కారం

**ది కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీతో సత్కారం**






న్యూఢిల్లీ,మే22(ఆర్ఎన్ఎ): మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫిజీ అత్యున్నత పౌర పురస్కారం లభించింది.ప్రధాని మోదీ వహించిన ప్రపంచ నాయకత్వానికి గానూ 'ది కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ'తో సత్కరించారు.ప్రధాని మోదీ ఫిజీ దేశానికి చెందిన సితివేణి రబుకా నుంచి పతకాన్ని అందుకున్నారు. ఫిజియేతర వ్యక్తికి అరుదైన గౌరవంగా పిఎం మోదీని పౌర పురస్కారంతో సత్కరించారు.' ఫిజీ పౌర పురస్కారం మన ప్రధానికి దక్కడం భారతదేశానికి పెద్ద గౌరవం. మోదీ ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఫిజియేతరులు కొద్దిమంది మాత్రమే ఈ గౌరవాన్ని అందుకున్నారు' అని ప్రధాన మంత్రి కార్యాలయం తెలిపింది. రెండు దేశాల మధ్య మైత్రిలో కీలక పాత్ర పోషించిన భారత ప్రజలకు, ఫిజీ-ఇండియన్ ప్రజలకు ప్రధాని మోదీ ఈ గౌరవాన్ని అంకితం చేశారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ట్విట్టర్లో తెలిపింది.పాపువా న్యూ గినియాలో ఫోరమ్ ఫర్ ఇండియా-పసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్ (ఎఫ్ఐపిఐసి) సమ్మిట్ సందర్భంగా ప్రధాని మోదీ రబుకాను కలిశారు.భారతదేశం, ఫిజీ దేశాల మధ్య సంబంధాలు రాబోయే సంవత్సరాల్లో మరింత పటిష్ఠం చేసేందుకు కలిసి పనిచేయడానికి మేం ఎదురుచూస్తున్నామని ప్రధాన మంత్రి అని మోదీ ట్వీట్ చేశారు.ప్రధాని మోదీకి గతంలో పలు దేశాలు అత్యున్నత పౌర పురస్కారాలు అందించాయి.

## అవినాశ్ రెడ్డికి దక్కని ఊరట

**బెయిల్ పిటిషన్ విచారణకు సుప్రీం నో**
**విశ్వభారతి ఆస్పత్రి ఎదుట ఉద్రిక్తత**




న్యూఢిల్లీ,మే22(ఆర్ఎన్ఎ): వైసీపీ ఎంపీ అవినాశ్రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. బెయిల్ పిటిషన్ విచారణకు వెకేషన్ బెంచ్ నిరాకరించింది. దీంతో అవినాశ్ను అరెస్ట్ చేయడానికి సీబీఐకి అడ్డంకి తొలగిట్టయ్యింది. మెన్షనింగ్ లిస్ట్లో ఉంటేనే విచారిస్తామని.. జడ్జిలు సంజయ్ కరోల్, అనిరుధ్ బోస్ ధర్మాసనం వెల్లడించింది. మెన్షనింగ్ ఆఫీసర్ ముందుకు వెళ్లాలని న్యాయమూర్తి అనిరుధ్ బోస్ ధర్మాసనం సూచించింది. న్యాయమూర్తి సంజయ్ కరోల్ ధర్మాసనం ముందు విచారణకు వేయవద్దని మెన్షనింగ్ ఆఫీసర్కి ధర్మాసనం సూచించింది. గతంలో హైకోర్టు వేకేషన్ బెంచ్ను తన బెయిల్ పిటిషన్ విచారించేలా ఆదేశించాలని సుప్రీంలో అవినాశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ విచారణ తేదీని సుప్రీంకోర్టు ఖరారు చేయలేదు. జూన్ రెండోవారంలో విచారణకు అనుమతిస్తామని చెప్పిన సీజేఐ డివై చంద్రచూడ్ ధర్మాసనం వెల్లడించింది. ఈ రోజు సీబీఐ అరెస్ట్ చేసే అవకాశం ఉన్నందున మళ్లీ సుప్రీం వెకేషన్ బెంచ్ ముందు తన బెయిల్ పిటిషన్ను అవినాశ్ మెన్షన్ చేశారు. హైకోర్టు వెకేషన్ బెంచ్ ముందు బెయిల్ పిటిషన్ దాఖలు చేసేంత వరకూ తనను సీబీఐ అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంను కోరుతున్నారు. మళ్లీ సుప్రీం కోర్టు వెకేషన్ బెంచ్ ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయిం చారు. వెకేషన్ బెంచ్ జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ నరసింహ ధర్మాసనం ముందు అవినాష్ న్యాయవాది మెన్షన్ చేశారు. పిటిషన్ తమ ముందుకు విచారణకు రావట్లేదని.. మరో వెకేషన్ బెంచ్ ముందుకు వెళ్లాలని సుప్రీంకోర్టు సూచించింది.

## వీడిన కోట రాధ హత్య కేసు మిస్టరీ

**భర్తే హత్యచేసి ప్రమాదంగా చిత్రీకరణ**

ఒంగోలు,మే22(ఆర్ఎన్ఎ): ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జిల్లెళ్లపాడుకు చెందిన కోట రాధ(35) హత్యకేసును పోలీసులు ఛేదించారు. రాధ భర్త మోహన్రెడ్డి పక్కా పథకంతోనే భార్యను హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లు ఎస్పి మలికాగార్గ్ తెలిపారు. ఎస్పి మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జిల్లెళ్లపాడు గ్రామ శివారులో ఈ నెల 17వ తేదీ రాత్రి కోట రాధ హత్య జరిగినట్లు తెలిపారు. రాధ తన చిన్ననాటి స్నేహితుడైన కేతిరెడ్డి కాశిరెడ్డికి.. తన భర్త ద్వారా పలు దఫాలుగా రూ.80 లక్షల వరకు రుణంగా ఇప్పించిందన్నారు. కాశిరెడ్డి ఈ రుణం చెల్లించకపోగా కోర్టులో ఐపీ దాఖలు చేయడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు చోటు చేసుకున్నట్లు తెలిపారు. దీంతో మోహన్రెడ్డి మరో నంబర్ తీసుకొని కాశిరెడ్డి చేస్తునట్లుగా భార్య రాధతో చాటింగ్ చేస్తూ వచ్చాడు. క్రమంగా భార్యపై మోహన్రెడ్డికి అనుమానం మరింత పెరిగింది. ఈ క్రమంలో ఈ నెల 17వ తేదీన మోహన్రెడ్డి రాధకు మెసేజ్ చేశాడు. తీసుకున్న డబ్బులో కొంత చెల్లిస్తానని కాశిరెడ్డి పేరిట భార్యతో చాటింగ్ చేశాడు. ఆమెను కనిగిరి రప్పించి కారులో ఎక్కించుకొని వెళ్లి ఊరి శివారులో గొంతుకు చున్నీ బిగించి హత్య చేశాడని.. అనంతరం మతదేహాన్ని జిల్లెలపాడు గ్రామశివారులో పడేసి ఆమెపై కారును ఎక్కించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లు ఎస్పి తెలిపారు.

## జీవవైవిధ్యం కోసం ప్రభుత్వం కృషి

**సిఎం జగన్ ఆదేశాలతో తగు చర్యలు**
**అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

తిరుపతి,మే22(ఆర్ఎన్ఎ): జీవ వైవిధ్య పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. 'మానవాళి మనుగడకు జీవవైవిధ్య పరిరక్షణ అవసరం అని జగన్ పిలుపు నిచ్చారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం స్థానిక ఎస్వి వెటర్నరీ ఆడిటోరియంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం- 2023 రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. జీవవైవిధ్య చట్టం- 2002 మరియు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం 2006 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఏర్పాటు చేసి రాష్ట్ర , జిల్లా మండలి, పంచాయితీ స్థాయిలలో ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ లను సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. జీవవైవిధ్యానికి సంబంధించిన వివిధ అంశాలపై వీడియోలను, ప్రచురణలు, పోస్టర్లు, నాలెడ్జ్ మెటీరియల్స్, పుస్తకాలు మొదలైన వాటి ద్వారా జీవవైవిధ్యంపై జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ద్వార గ్రామ స్థాయి వరకు వ్యాప్తి చేసి అనుసరిస్తున్నామని అన్నారు. మనం తినే ఆహారంలో 97శాతం మొక్కల నుండి. 3శాతం జంతువుల నుండి కావున మనం మొక్కలు ,జంతువుల మన మనుగడ ప్రధానం అని అన్నారు. రాష్ట్రంలో ఇంటింటికి ఔషధ మొక్కల పంపిణీ 13 వేల స్వయం సహాయక సంఘాల ద్వారా 5,82,000, 11 నర్సరీలను అభివృద్ధి చేసి 6,60,000 ఔషధ మొక్కలను పెంచడం జరిగిందని అన్నారు. జీవవైవిధ్య పార్కులు, జీవవైవిధ్య మ్యూజియంలు, జీవ వైవిధ్య వారసత్వ ప్రదేశాలు అభివృద్దిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య మండలి మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు పోతున్నామని అన్నారు. తద్వారా లభించు ప్రయోజనాన్ని హక్కుదారులకు సమానంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఇన్ని చేస్తున్నా కొంత మేరకే సాధించామని, సమావేశం ప్రారంభానికి ముందు మంత్రి అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం-2023 రాష్ట్ర స్థాయి కార్యక్రామంలో ఏర్పాటులో ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు 1. బయోడైవర్సిటీ బోర్డ్, విజయవాడ, 2. యోగి వేమన విశ్వవిద్యాలయం, 3. మత్స్య శాఖ, 4. నేషనల్ గ్రీన్ కార్పొరేషన్ , 5. ఫారెస్ట్ జూలాజికల్ పార్క్ సంయుక్తంగా స్టాల్ ఏర్పాటు, 6. జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా 7. బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, 8. వ్యవసాయ శాఖ, 9. పరంపర వైద్య మహా సంఘం పుత్తూరు వారి 11. విద్య విద్వాన్ బద్వేల్ ఆయుర్వేదం, పశుసంవర్ధక శాఖ స్టాల్స్ సందర్శించి ఫారెస్ట్ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన జీవవైవిధ్యాన్ని తిరిగి నిర్మిద్దాం అని మిషన్ లైఫ్ సేల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడడెప్ప, బోర్డ్ చైర్మన్ బి.ఎం.కే.రెడ్డి, అడిషనల్ పి.సి.సి.ఎఫ్. కె. గోపీనాధ, టిటిడి బోర్డ్ మెంబర్ పోకల అశోక్ కుమార్, ప్రొఫెసర్ సర్జన్ రావు, రిజిస్ట్రార్ రవి, జూ క్యురేటర్ సెల్వం, సి.ఎఫ్.ఓ. నాగేశ్వరావు, ఎ.సి.ఎఫ్. నాగభూషణం, బయోట్రిం డి.ఎఫ్.ఓ. యశోదాబాయి, డి.ఎఫ్.ఓ. సతీష్ , చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల జీవ వైవిధ్య మండలి అన్ని స్థాయిల సభ్యులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 23-05-2023

## తెగే దాకా లాగుతున్నారా...

దాదాపు నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్ల ఆందోళన కొనసాగుతూనే ఉంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ బ్రిజ్ భూషణ్‌పై లైంగిక ఆరోపణలు చేసిన రెజ్లర్లు...ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ...ఇప్పటి వరకూ కేంద్రం దీనిపై స్పందించలేదు. ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నా...అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. భారత దేశ కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ వేదికలపై రెపరెపలాడించిన రెజ్లర్లు న్యాయం కోసం రోడ్డెక్కారు. రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగికంగా వేధిస్తున్నాడంటూ ధర్నాకు దిగారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదంటూ ఆరోపించారు. అతనిపై చర్యలు తీసుకునే వరకు ఇంటికెళ్లేది లేదంటూ పుత్ పాత్ లపైనే పడుకుంటున్నారు. తమను లైంగికంగా వేధించిన రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని రెజ్లర్లు మరోసారి ధర్నాకు దిగారు. ఢిల్లీలోని జంతర్ మంతర్?లో న్యాయం కోసం పోరాడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను పదవి నుంచి తొలగించాలని రెజ్లర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఆరోపణలు చేస్తూ గతంలోనూ రెజ్లర్లు ధర్నా చేశారు. దీనిపై అప్పట్లో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. దీనిపై దర్యాప్తు ప్రారంభిస్తామని.. బాధితులకు న్యాయం చేస్తామని క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ హామీ కూడా ఇచ్చారు. ఈ ఆరోపణలపై విచారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీంతో రెజ్లర్లు శాంతించారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రెజ్లర్లు మరోసారి ధర్నాకు దిగారు. మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బ్రిజ్ భూషణ్ ను అరెస్ట్ చేయాలని..అప్పటి వరకు పోరాటం కొనసాగిస్తామని రెజ్లర్ భజరంగ్ పూనియా తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం నుంచి స్పందన కరువైందని రెజ్లర్ వినేశ్ ఫోగట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్...కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారే తప్ప భరోసా అయితే ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు రెజ్లర్లు. మే 9 వ తేదీనే వీళ్లు కేంద్రానికి అల్టిమేటం జారీ చేశారు. తమ డిమాండ్‌లను నెరవేర్చకపోతే తాము మరింత అగ్రెసివ్‌గా పోరాటం చేయాల్సి వస్తుందని తేల్చి చెప్పారు. ఏప్రిల్ 23వ తేదీ నుంచి బజ్‌రంగ్ పునియా, సాక్షి మాలిక్‌తో పాటు గోల్డ్ మెడల్ సాధించిన వినేష్ ఫోగట్ కూడా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వీళ్లకి ప్రతిపక్షాలతో పాటు పలు రైతు సంఘాల మద్దతు కూడా లభించింది. ఇప్పుడు వాళ్ల ఆందోళనల్ని మరింత ఉద్ధృతం చేసేందుకు రెడీ అవుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో తమ డిమాండ్‌లను వినిపిస్తామని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లోనూ ఒలింపిక్ మెడల్స్ సాధించిన వారందరి సపోర్ట్ కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. నిజానికి గత వారమే ఢిల్లీ పోలీసులు బ్రిజ్ భూషణ్‌పై రెండు కేసులు నమోదు చేశారు. అయితే...ఇప్పటి వరకూ కేసు ఇంకా కోర్టుల్లోనే నలుగుతోంది తప్ప తమకు న్యాయం జరగడం లేదని మండి పడుతున్నారు రెజ్లర్లు. ఈ ఏడాది జనవరిలోనూ నిరసనలు చేసిప్పటికీ...ఈ స్థాయిలో మద్దతు లభించలేదు. కానీ ఈ సారి మాత్రం రాజకీయ పార్టీల జోక్యంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ వివాదంపై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా విచారణ జరిపిస్తామని వెల్లడించారు. "కమిటీ వేయాలన్న డిమాండ్‌ని పరిగణనలోకి తీసుకున్నాం. ప్యానెల్‌ని కూడా నియమించాం. ఇప్పటికే బ్రిజ్ భూషణ్‌పై ఢిల్లీ పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. సుప్రీంకోర్టు కూడా తీర్పునిచ్చింది. ఢిల్లీ పోలీసులు పారదర్శకంగానే విచారణ జరుపుతున్నారు"లైంగిక వేధింపుల ఆరోపణలపై బ్రిజ్ భూషణ్ మరోసారి స్పందించారు. తనపై వచ్చిన ఏ ఆరోపణ నిజమని తేలినా ఉరి వేసుకుని చచ్చిపోతానని వెల్లడించారు. అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారంటూ ఓ వీడియో విడుదల చేశారు. ఇన్నేళ్లలో ఏ ఒక్క అమ్మాయిని కూడా తప్పుడు ఉద్దేశంతో చూడలేదని వెల్లడించారు. అయితే కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ కూడా బ్రిజ్ భూషణ్‌కు మద్దతుగా నిలుస్తున్నారని వినేష్ ఫోగట్ మండి పడ్డారు. కమిటీ ఏర్పాటు పేరుతో కేసుని పక్కదోవ పట్టించేందుకు కుట్ర చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రాజకీయంగా పవర్‌ఫుల్‌గా ఉన్న బ్రిజ్ భూషణ్‌ని ఎదుర్కోడం కష్టంగా ఉందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న అలాంటి వ్యక్తితో పోరాటం అంత సులభం కాదని తేల్చి చెప్పారు. అయినా న్యాయం జరిగే వరకూ పోరాడతామని వెల్లడించారు.

# గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని నారా లోకేష్ కి వినతిపత్రం –ఏఐ బి ఎస్ ఎస్

## రాష్ట్ర అధ్యక్షులు వెంకట రమణ నాయక్



నంద్యాల మా ప్రతినిధి మే 22 విభారె న్యూస్ :–తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ కలసి తమ సమస్యలను వివరించిన. ఏఐ బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు . వెంకటరమణ నాయక్. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న జరిగే సత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలకు సెలవు దినంగా ప్రకటించాలని సత్ శ్రీ సేవ లాల్ మహారాజు ఉత్సవాలకు ప్రతి జిల్లాకు పది లక్షలు కేటాయించాలని 2014...2019. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సేవాలాల్ మహారాజు ఉత్సవాలకు ప్రతి ఏడాది 30 లక్షల రూపాయలు కేటాయించింది. శ్రీశైల దేవస్థానంలో బంజారాల సుగాలి లకు నిత్యఅన్నదాన సత్రం కొరకు స్థలానికి కేటాయించి సత్ర నిర్మాణానికి సహకరించాలని గిరిజనులకు రాజకీయంగా ప్రాధాన్యతను కల్పించాలి. రాయలసీమ ప్రాంతం నుండి ఒక ఎంపీ ఒక ఎమ్మెల్సీ రెండు ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని ప్రస్తుత ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్ లను రద్దు చేసింది వాటిని తిరిగి కొనసాగించాలని గత ప్రభుత్వ హయంలో 500 జనాభా తండాలను ప్రత్యేక పంచాయతీ చేసింది. ఈ ప్రభుత్వంలో ఆ పంచాయతీలకు నిధులు ఏమి ఇవ్వలేదు తమ ప్రభుత్వం ఏర్పడ్డాక కచ్చితంగా తాండాలను అభివృద్ధి బాటలో నడిపించాలని మనవి గిరి కళ్యాణ పుత్రికను నిబంధన లేకుండా ప్రతి ఒక్క గిరిజనులకు అందేలా చూడాలి అని కోరారు. అనంతరం ఎస్ కె బాల నాయక్ మాట్లాడుతూ టీటీడీలో పాలకమండలి సభ్యుల్లో ఒక సభ్యునిగా ఎస్టీలకు నియమించాలిఆరు శాతం నుండి 12% వరకు గిరిజనులకు రిజర్వేషన్ కల్పించాలిఅన్ని రకాలుగా అన్ని విధాలుగా అభివృద్ధిలో ఉన్న వాల్మీకులను మరియు ఇతర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చకూడదు కోరారు అనంతరం డో మవత్ స్వామి నాయక్ మాట్లాడుతూప్రతి జిల్లాలో గిరిజన భవన్ ను ఏర్పాటు చేయాలిభూమిలేని గిరిజనులకు రెండు ఎకరాల భూమిని కేటాయించాలిగత ప్రభుత్వంలో చేపట్టిన ఖీఖీ పట్టాలు తిరిగి కొనసాగించాలి కోరారు అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అనేకమంది గిరిజన విద్యార్థులు డిగ్రీలు ఇంకా పై చదువులు పట్టాలు చేత పట్టుకొని కూలి పనులకు పోవాల్సి వస్తుందనినిరుద్యోగులుగా మారిపోయి ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని తమ ప్రభుత్వం ఏర్పడ్డాక నిరుద్యోగులను కూడా ఆదుకోవాలని కోరారు ×సమస్యలను ఓపికగా విన్న నారా లోకేష్ మాట్లాడుతూ మన ప్రభుత్వం అతి తొందర్లోనే ఏర్పడబోతుందని వీలైనంతవరకు మీ సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.

# విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం చేస్తాం ....

## ---... జిల్లా ఎస్పీ. శ్రీ కె.రఘువీర్ రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి మే 22 విభారె న్యూస్ :– నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి గారు 96 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని ..1) నంద్యాల టౌన్ జ్ఞానాపురం నందు వగిలి. నాగరాజు గారు ఫ్లాట్ల వ్యాపారం చేస్తున్న ప్రవీణ్ అనే వ్యక్తికి కింది పోర్షన్ ఇల్లు అద్దెకు ఇచ్చాడు .కానీ పక్షవాతం వలన తాను ఉన్న పై పోర్షన్ కు ఎక్కలేక కింది ఇంటిని కాళీ చెయ్యాలని ప్రవీణ్ కు చెప్పగా అతడు ఖాళీ చేయకుండా, బాడుగ ఇవ్వకుండా నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు నాకు న్యాయం చేయండి అని ఎ.నాగరాజు గారు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.2) సర్వే నంబర్ 3 లో పొలం లేకపోయిన అక్కడ పొలం ఉందని డాక్యుమెంట్లు సృష్టించి డబ్బులు తీసుకుని రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ చేయించినారు. తీరా రిజిస్ట్రేషన్ అయిన తర్వాత అక్కడికి వెళ్లి చూస్తే అక్కడ ఎటువంటి పొలం లేదు అని నన్ను డాలు. నరసింహులు డాలు. అరుణ్ కుమార్ గజ్జల. భూపాల్ రెడ్డి మరి కొంతమంది వ్యక్తులు నన్ను మోసం చేసినారు.నాకు న్యాయం చెయ్యండి అని రుద్రవరం మండలం ఆలమూరు గ్రామానికి చెందిన పోతులరాజు .దేవదాను గారు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.3) నంద్యాల ఎమ్ ఎస్ నగర్ నందు నివాసం ఉంటున్న జి. సబిత గారి వద్ద నుండి 9,00,000/- రూపాయలు ఉద్యోగం ఇప్పిస్తానని నంద్యాల టౌన్ ఓ.వా నగర్ కు చెందిన రఘు డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు నాకు న్యాయం చెయ్యండి అని ః. సబితా గారు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల టౌన్ డిఎస్పి సి.మహేశ్వర్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జేవి సంతోష్ సీఐ దస్తగిరి బాబు , ఎస్ఐ లు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై జరిగిన దాడులకు నిరసనగా నంద్యాలలో ధర్నా కలెక్టర్ కు వినతి






నంద్యాల మా ప్రతినిధి మే 22 విభారె న్యూస్ :–మే 19 న కడప ఎంపి వై.ఎస్. అవినాష్ రెడ్డి హైదరాబాద్ లోని సీబీఐ కోర్టుకు హాజరుకావడానికి వస్తున్నారని తెలిసి రిపోర్టింగ్ కు వెళ్ళిన మీడియా సిబ్బందిలో ఏ.బి.ఎన్. ఆంధ్రజ్యోతి , హెచ్.ఎం.టి.వి. రిపోర్టర్లపై , కెమెరా పర్సన్ లపై ఎంపి గారి అనుచరులు అమానుషంగా దాడిచేశారు. రిపోర్టర్లను గాయపరిచారు. కెమెరాలను ధ్వంసం చేశారు. వాహనాల అద్దాలను పగులగొట్టారు. విధినిర్వహణలో ఉన్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులపై, సిబ్బందిపై దాడిచేయడం పత్రికా స్వేచ్ఛపై దాడిగా ఎపి యు డబ్ల్యు జె . పరిగణిస్తున్నది. అలాగే కర్నూల్ కేంద్రంలోని విశ్వభారతి హాస్పిటల్ వద్ద ఈనాడు, జ్యోతి, అర్ టివి విలేఖరులు, కెమెరా మెన్ లపై దాడి చేయడం దురదృష్టకరమని వారు ఆవేదన చెందారు. జర్నలిస్టులపై దాడికి బాధ్యులైనవారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నంద్యాల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహశీల్దారు రమాదేవికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమ్యూన్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్లు జే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, ఉస్మాన్, సలహాదారులు కనకరాజు, సీనియర్ పాత్రికేయులు జనార్ధనరెడ్డి, రమణారెడ్డి. అనుముల శ్రీనివాస్ , జ్యోతి, ఈనాడుతో పాటు వివిధ పత్రికల పాత్రికేయులు పాల్గొన్నారు.

# అక్రమంగా రేషన్ తరలిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపిన సీఐ



అనంతపురం ప్రతినిధి విభారే మే 23 ఉరవకొండ రూరల్ ప్రాంతంలో అక్రమంగా రేషన్ తరలిస్తున్న వ్యాపారులపై కఠినంగా వ్యవహరిస్తున్న సీఐ శేఖర్ బాబు గతంలో ఇదే ప్రాంతంలో నీ కూడేరు మండలం లో ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించి 28 గ్రామాల్లో ఉన్న ప్రాంతాలలో ఎలాంటి ఫ్యాక్షన్ రాజకీయ శక్తులు ఉన్నా కూడా అందరినీ మమేకం చేసి అన్నదమ్ముల్లా ఐకమత్యంగా మెలగాలని ఆయన పలుమార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం వలన పలువురు ఫ్యాక్షన్ వదిలి రైతాంగం లేదా ఏదో ఒక వ్యాపారం చేసుకోవడం మనమందరం కూడా చూస్తున్నామని ప్రజలు గుర్తు చేశారు, అంతేకాకుండా తనదైన శైలిలో వ్యవహరిస్తూ పలువురు ప్రజా సంఘాల నాయకులు మరియు ప్రజలతో మమేకమై ఎల్లప్పుడూ వారి సమస్యల మీద అనుక్షణం నిఘా ఉంచుతూ విధులు నిర్వహిస్తున్న వారిలో ఒక్కరైనటువంటి శేఖర్ బాబు ఒకరు అని ప్రజలు ప్రజా సంఘాల నాయకులు రాజకీయ వ్యక్తులు కొనియాడారు,అదే విధంగా సీఐగా ఉరవకొండ ప్రాంతానికి ప్రమోషన్ మీద వస్తూ బాధితులు స్వీకరిస్తూ ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తనదైన శైలిలో పనితీరును ఎక్కడా కూడా ఎలాంటి రాజకీయ శక్తులకి తలవంచకుండా దీటుగా విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్లలో ఒక్కరైనా శేఖర్ బాబు అని చూసి మరికొందరు పోలీసు అధికారులు నేర్చుకోవాలని పలువురు వ్యక్తులు అంతేకాకుండా ఎస్ఐగా ఉరవకొండ సిఐగా బాధితులు చేపట్టిన వారం పది రోజుల్లోనే అక్రమంగా రేషన్ తరలిస్తున్న వారిని నేరుగా స్టేషన్కు పిలిపించి వారిని తనదైన స్టైల్ లో కౌన్సిలింగ్ ఇవ్వటంతో రేషన్ తరలింపు చేస్తున్న వారిలో కొంచెం తగ్గుముఖం పట్టిందని చెప్పవచ్చు, అదేవిధంగా రూరల్ ప్రాంతాలలో ఎస్ఐల పనితీరు మీద కూడా ఆయన క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎక్కడ ఏ సమస్య ఉన్నా కూడా అక్కడికి ఆయన వెళ్తూ స్వయంగా ఆయనే సమస్యలను పరిష్కరించడం గమనార్హం అని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు



# శ్వాస, ఊపిరి అన్నీ బెజవాడ పార్లమెంట్ కోసమే

బెజవాడ సంచలనాలకు కేరాఫ్ అడ్రెస్‌గా ఉండే టీడీపీ ఎంపీ కేశినేని నాని మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. తాను జీవితాంతం రాజకీయాల్లో ఉండాలని కోరుకునే వ్యక్తిని కాదన్నారు. తనకు ఎంపీ టికెట్ ఇస్తే పోటీ చేస్తా లేకుంటే కేశినేని భవన్‌లో కూర్చొని ప్రజలకు సేవ చేసుకుంటానంటూ వ్యాఖ్యానించారు. కొన్ని రోజులుగా సైలెంట్‌గా ఉంటూ వస్తున్న టీడీపీ ఎంపీ కేశినేని నాని మరోసారి హాట్ టాపిక్ అయ్యారు. ఆదివారంలో వైసీపీ ఎమ్మెల్యేపై పొగడ్తల వర్షం కురిపించిన నాని ఇవాళ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంచి పనులు ఎవరు చేస్తే వాళ్లను అభినందిస్తానన్నారు నాని. వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ నాలుగేళ్లుగా తనకు తెలుసు అన్నారు కేశినేని నాని. వాళ్ళు మంచి చేస్తున్నారు కాబట్టి ప్రశంసించాను అన్నారు. తనకు తెలిసినంత వరకు మొండి తోక బ్రదర్స్ చాలా మంచి వాళ్లు అని మరోసారి కితాబు ఇచ్చారు. ఇసుకలో వాటాలు, మైనింగ్‌లో వాటాలు ఇవ్వకపోతే ధర్నా చేసేలా బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేయబోనంటూ నాని సీరియస్ కామెంట్స్ చేశారు. బెజవాడ పార్లమెంట్‌కు ఎవరు మంచి చేస్తే వాళ్ళతో కలుస్తానన్నారు. తెలంగాణ కోసం గొంగళి పురుగునైనా ముద్దాడుతా అని కేసీఆర్ అంటే తాను బెజవాడ పార్లమెంట్ అభివృద్ధి కోసం ముళ్ళ పందితో అయినా కలుస్తాను అంటూ వ్యాఖ్యానించారు. ఎంపీగా ఉన్న తాను పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేయాలంటే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలన్నారు నాని. వైసీపీలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలు ఉదయభాను, మొండి తోక సమన్వయము చేసుకోవటం వల్ల ఎంపీ ల్యాండ్ నిధులు ఇచ్చి పనులు చేస్తున్నాను అన్నారు. ప్రతిపక్షాలతో సిద్ధాంత పరమైన ఫైట్ ఉంటుందన్నారు కేశినేని నాని. బెజవాడ అభివృద్ధి కోసం ఎవరితోనైనా కలిసి పనిచేసేందుకు సిద్ధమని తెలిపారు.

# సహాయ రక్తదాన శిబిరానికి విశేష స్పందన

మంథని సహాయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి శాఖ సహకారంతో మంథని ప్రభుత్వ హాస్పిటల్ లో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మంథని బ్లడ్ బ్యాంక్ లో రక్త నిల్వలు లేని సందర్భంలో ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుంది అని ట్రస్ట్ సభ్యులు అన్నారు. ఈ రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సహాయ ట్రస్ట్ చైర్మన్ మేడగొని వెంకటేష్, వైస్ చైర్మన్ బొడ్డు సతీష్, కార్యదర్శి బుధ్ధర్తి సతీష్ కుమార్, సభ్యులు ఐతు డేవిడ్, నార్ల విజయ భాస్కర్, కడియాల వేణు, రాజేందర్, డాక్టర్ అక్షయ్ కుమార్ పాల్గొన్నారు.

మచిలీపట్నం పోర్ట్ నిర్మాణ పనులను ప్రారంభించిన సీఎం జగన్
పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.5,156 కోట్ల వ్యయంతో చేపట్టనున్న "మచిలీపట్నం పోర్టు
పోర్టు రాకతో వాణిజ్య కార్యకలాపాల విస్తరణ
ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల మందికి ఉపాధి
24?30 నెలల్లో పూర్తిచేయాలని లక్ష్యం

మచిలీపట్నం
కృష్ణా జిల్లాలోని బందరు పోర్టుకు ముచ్చటగా మూడోసారి శంకుస్థాపన జరిగింది. సీఎం జగన్ గంగమ్మకు పూజ అనంతరం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. పోర్టు నిర్మాణ ప్రదేశంలో పైలాన్ను ఆవిష్కరించారు.
2008లో తొలిసారి : బందరు పోర్టు నిర్మాణానికి 2008 ఏప్రిల్ 23న అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిన కరగ్రహారం పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం దగ్గర మొదటి సారి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. అదే పోర్టుకు తెదేపా ప్రభుత్వ హయాంలో 2019 ఫిబ్రవరి 7న మేకవానిపాలెం దగ్గర చంద్రబాబు రెండో సారి శంకుస్థాపన చేశారు. అప్పుడూ వివిధ కారణాలతో పోర్టు నిర్మాణ పనులు మొదలు కాలేదు.
75 ఏళ్లలో ఆరు, ఈ నాలుగేళ్లలో నాలుగు :
స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో రాష్ట్రంలో కేవలం ఆరు పోర్టులు కడితే, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నవశకానికి నాంది పలుకుతూ అధికారంలోకి వచ్చిన కేవలం నాలుగేళ్లలోపే మరో నాలుగు పోర్టుల నిర్మాణానికి సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. ఇప్పుటికే రామాయపట్నం, కాకినాడ గేట్వే పోర్టుల్లో పనులు శరవేగంగా జరుగుతుండగా, మూలపేట పోర్టు పనులు కూడా ఇటీవలే ప్రారంభమయ్యాయి. ఇక సోమవారం నుంచి ఈ జాబితాలో మచిలీపట్నం పోర్టు కూడా చేరనుందని అన్నారు. 25వేల మంది ఉపాధి : 35.12 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో రెండు జనరల్ కార్గోకు, ఒకటి బొగ్గుకు, మరొకటి మల్టీపర్పస్?కంటైనర్తో ఎగుమతి, దిగుమతులకు ఉపయోగపడేలా మొత్తం నాలుగు బెర్తులతో మచిలీపట్నం పోర్టును 24?30 నెలల్లో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పోర్టు పనుల పూర్తితో ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల మందికి ఉపాధి లభించనుంది. వాణిజ్య కార్యకలాపాలు విస్తరించేకొద్దీ 16 బెర్తులతో 116 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో పోర్టును విస్తరించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. ఇక ఈ పోర్టు ద్వారా రాష్ట్రంలోని గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణలోని ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్, నల్గొండ, వరంగల్ జిల్లాలకు ఎరువులు, బొగ్గు, వంటనూనె, కంటైనర్ల దిగుమతులు, వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్, సిమెంట్ క్లింకర్, గ్రానైట్, ముడి ఇనుము ఎగుమతులకు వేదికగా మారనుంది. సుమారు రూ.16,000 కోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడ గేట్వే, మూలపేట పోర్టుల నిర్మాణాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 75 వేల మందికి ఉపాధి లభించనుంది.
తొలి ఏడాదే కార్పొరేషన్, పరిపాలనా అనుమతులు : తూర్పు తీరంలో ఆంగ్లేయులతో పాటు డచ్, పోర్చుగీస్ వారికి సైతం వ్యాపార కేంద్రంగా మచిలీపట్నం పోర్టు విలసిల్లింది. వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే పోర్టు నిర్మాణానికి 2020 ఫిబ్రవరి 4న మచిలీపట్నం పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక సంస్థ ఏర్పాటు.. రూ.5,156 కోట్లతో పోర్టు నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న పోర్టు నిర్మాణానికి కీలకమైన పర్యావరణ అనుమతులు, ఏప్రిల్ 13న కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, 2023 మార్చిలో 1,923 ఎకరాల భూసేకరణ పూర్తయిన తర్వాత ఇవాళ పోర్టు నిర్మాణ పనులు సీఎం జగన్ ప్రారంభించారు. ఆగ్నేయాసియాకు ముఖద్వారంగా 974 కి.మీ తీరంతో దేశంలోనే రెండో అతిపెద్ద సముద్ర తీరంగల రాష్ట్రంలో ప్రస్తుతమున్న ఆరు పోర్టులకు అదనంగా ఏపీ మారిటైమ్ బోర్డు నాలుగు పోర్టులను అభివృద్ధి చేస్తోంది . ఇప్పటికే ఉన్న విశాఖపట్నం మేజర్ పోర్టు, ఐదు నాన్ మేజర్ పోర్టుల ద్వారా ఏటా 320 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యాన్ని రాష్ట్రం కలిగి ఉంది. కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల ద్వారా 2025?26 నాటికి అదనంగా మరో 110 మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పారిశ్రామికాభివృద్ధి, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిచ్చేలా కొత్తగా నిర్మిస్తున్న మచిలీపట్నం పోర్టు సమీపంలో పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు 4,000 ఎకరాల సాల్ట్ భూములను ప్రభుత్వం గుర్తించింది. తీర ప్రాంతం మరియు పోర్టు పరిసర ప్రాంతాల పారిశ్రామికీకరణ దిశగా అడుగులు వేయడంతో పాటు పోర్టు అనుసంధానిత లాజిస్టిక్స్ ఏర్పాటు ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు అవకాశం లభించనుంది. ప్రతీ 50 కి.మీకు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బరు ఉండేలా మత్స్యకారులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. వీటిద్వారా 2035 నాటికి రాష్ట్ర సముద్ర వాణిజ్య విలువ 20 బిలియన్ డాలర్లకు చేర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ధర్నాలో పాల్గొన్న షర్మిల



రంగారెడ్డి షాద్ నగర్ నియోజక వర్గం లో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం అఖిలపక్షం చేస్తున్న మహా ధర్నాలో వైఎస్సార్ తెలంగాన పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల పాల్గొన్నారు.వైఎస్ షర్మిల మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు లో వైఎస్సార్ పాదయాత్ర చేశాడు. ఇక్కడ వలసలు చూసి కరువు చూసి చలించి పోయాడు. అధికారంలో వచ్చిన వెంటనే కల్వకుర్తి,భీమా,నెట్టెంపాడు లాంటి ప్రాజెక్టులు కట్టి లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. అయన రైతు పక్షపాతని అన్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చాడు,విద్యుత్ బకాయిలు మాఫీ చేశాడు. అయన హయాంలో వ్యవసాయం పండుగలా ఉండేది. ఇదే పాలమూరు జిల్లాలో ప్రతి ఏకరాకు నీళ్ళు ఇవ్వాలని అనుకున్నాడు. వైఎస్సార్ బ్రతికి ఉంటే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ ఎప్పుడో పూర్తి అయ్యేది. మనస్ఫూర్తిగా చేయాలని అనుకున్నాడు. కలలు కనాలి అంటే దమ్ముండాలి అని వైఎస్సార్ అన్నాడట. ఆనాడే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ బీజం పడింది. వైఎస్సార్ ఎంతో తపన పడ్డాడు. జూరాల నుంచి వరద నీటిని ఎత్తిపోసి 12 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని అనుకున్నాడు. అయన ప్లానింగ్ ప్రకారం జూరాల నుంచి నీళ్లు ఎత్తిపోసి ఉంటే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ మొదటి పాయింట్ అయ్యేది. ఇక్కడ నుంచే పాలమూరు,రంగారెడ్డి,నల్గొండ జిల్లాలకు సాగునీరు అందేది. 20 టీఎంసీ నీళ్లను స్టోరేజ్ చేయాలని అనుకున్నారు. కేసీఅర్ ముఖ్యమంత్రి అయ్యాక పాలమూరు ప్రాజెక్ట్ ను రీ డిజైన్ చేశాడు. రీ డిజైన్ చేసి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్ట్ ను చివరి పాయింట్ చేశాడు. రీ డిజైన్ చేసినా ఈ రిజర్వాయర్ కు తట్టెడు మట్టి మోయాలేదు. అసలు పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా ఒక్క ఎకరాకు సాగునీరు ఇచ్చింది లేదని ఆరోపించారు. ప్రాజెక్ట్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. పాలమూరు ప్రాజెక్ట్ ను 48 నెలల్లో పూర్తి చేస్తామని మాట ఇచ్చాడు. ఇప్పుడు 8 ఏళ్లు దాటినా ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. ఇప్పుడు అనుమతులు లేవట. 32 వేల కోట్ల ప్రాజెక్ట్ కి 22 వేల కోట్లు ఖర్చు చేశాడు. అనుమతులు లేవని చెప్పిన ప్రాజెక్ట్ కి ఇన్ని వేల కోట్లు ఎందుకు ఖర్చు చేశారు. 90 టీఎంసీల ప్రాజెక్ట్ ను 9 టీఎంసీలకు కుదించారు. సాగునీటి ప్రాజెక్ట్ ను త్రాగునీటి కుదించారు. కోర్ట్ ముట్టికాయలు వేసిందని అబద్ధాలు చెప్తున్నారు. మోసాలు చేస్తున్నారు. కేసీఅర్ సీఎం గా ఉన్నంత కాలం రైతు బాగుపడడు.రైతుకు శాపమే నని అన్నారు.

# ఎమ్మెల్యే జోగారావుపై పిర్యాదు

పార్వతిపురం మన్యం సాలూరు సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్లో పార్వతిపురం వైసిపి ఎమ్మెల్యే అలజంగి జోగారావు పై ఫిర్యాదు నమోదయింది. శనివారం పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో ప్రధాన రహదారిపై చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేసినందుకుగాను ఎమ్మెల్యే అలజంగి జోగారావు పై ఫిర్యాదు చేసినట్లు మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి మాజీ మాజీ ఎమ్మెల్యే ఆర్ పీ భోంజ్ దేవ్ పేర్కొన్నారు ..

## ప్రజావాణి సమస్యలను అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

జగిత్యాల ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ మంద మకరంద తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

# కొలువులు కావాలంటే కమలం రావాల్సిందే



హైదరాబాద్తెలంగాణలో కొలువులు కావాలంటే కమలం రావాల్సిందేననే నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కేంద్రంతోపాటు రాష్ట్రంలో బీజేపీ ఉంటే తెలంగాణకు ఎంతో మేలు జరిగేదని... దీనిని ద్రుష్టిలో ఉంచుకుని డబుల్ ఇంజిన్ సర్కారుంటేనే తెలంగాణలో డబుల్ అభివృద్ధి సాధ్యమనే అంశాన్ని గడపగడపకూ తీసుకెళ్లాలని కోరారు. అట్లాగే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంతోపాటు తెలంగాణకు చేకూర్చిన ప్రయోజనాలను ఇంటింటికీ తెలియజేసేందుకు ఈనెల 30 నుండి వచ్చే నెల 30 వరకు మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా9 ఏళ్ల మోదీ పాలనలో తెలంగాణకు జరిగిన ప్రయోజనాలను వివరించారు.
హైదరాబాద్ లోని చంపాపేటలో ఈ రోజు బండి సంజయ్ అధ్యక్షతన ప్రారంభమైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, డాక్టర్ లక్ష్మణ్, మధ్యప్రదేశ్ ఇంఛార్జీ మరళీధర్ రావు, జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ, తెలంగాణ రాష్ట్ర సహ ఇంఛార్జీ అరవింద్ మీనన్, తమిళనాడు సహ ఇంఛార్జీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఇంద్రసేనారెడ్డి, ఏపీ

<u>ఈనెల 30 నుండి జూన్ 30 వరకు మహా జన సంపర్క్ అభియాన్</u>

<u>తెలంగాణకు కేసీఆర్ మెయిన్ విలన్... కాంగ్రెస్, ఎంఐఎం సహా విలన్లు, కమ్యూనిస్టులు ఆకు రౌడీలు</u>

<u>గెలవలేని చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను ఎలక్షన్ ఫండ్ ఇస్తున్న కేసీఆర్</u>

<u>బండి సంజయ్</u>

<u>హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభమైన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు</u>

జితేందర్ రెడ్డి, ఈటల రాజేందర్, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ కేవీఎన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలందరికీ అభినందనలు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీ ఒంటరిగా పోటీ చేసి అధికారాన్ని చేజిక్కుంచుకోవడం తథ్యం. ? కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్లలో చేపట్టిన కార్యక్రమాలను గ్రామగ్రామాన, గడప గడపకూ చేర్చాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను నిర్వహిస్తున్నాం. ఈనెల 30 నుండి జూన్ 30 వరకు మహా జన సంపర్క్ అభియాన్ పేరుతో కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందించామని అన్నారు.
దేశంతోపాటు తెలంగాణ అభివృద్ధి కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంతో క్రుషి చేస్తున్నా కేసీఆర్ ప్రభుత్వ మూర్ఖత్వంతో అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. కేంద్రం చేపట్టిన కార్యక్రమాలను, ఇస్తున్న నిధులను ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాం. మోదీ ప్రధాని 9 ఏళ్ల పాలనలో భారత్ విశ్వగురు స్థానానికి ఎదుగుతోంది. పేద కుటుంబం నుండి వచ్చిన మోదీకి పేదల కష్టాలను గుర్తించారు. వారి జీవితాల్లో మార్పుతో దేశ ప్రగతి సాధ్యమనే ఉద్దేశంతో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. గుజరాత్ లో రాత్రిపూట బయటకు వస్తే మహిళలు చెంబు పట్టుకుని బహిర్భుమికి వెళుతున్న ద్రుశ్యాన్ని చూసిన నరేంద్రమోదీ.. స్వచ్ఛ భారత్ పేరుతో టాయిలెట్ల నిర్మాణం చేపట్టారు.
తెలంగాణ రాష్ట్రానికి 2 లక్షల 40 వేల ఇండ్లు మంజూరు చేశారు. మరో 5 లక్షల ఇండ్లను మంజూరు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నా... మంజూరైనవే కట్టలేక పేదలకు అందాల్సిన ఇండ్లను దక్కకుండా చేసిండు కేసీఆర్...దేశం మొత్తం 9 కోట్ల 50 లక్షల పేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తే.. అందులో తెలంగాణ అడిగినన్ని కనెక్షన్లు ఇచ్చినారు. మొత్తం 11 లక్షల 50 వేల గ్యాస్ కనెక్షన్లు ఈ రాష్ట్రానికే ఇచ్చారు. కోటి కుటుంబాలున్న తెలంగాణలో దాదాపు 30 లక్షల టాయిలెట్లు నిర్మించారు. అంటే ప్రతి మూడు కుటుంబాల్లో ఒకరికి మోదీ ప్రభుత్వం టాయిలెట్ నిర్మించింది. ఇది నా లెక్క కాదు.. రాష్ట్ర ప్రభుత్వ లెక్కలే... కోవిడ్ సమయంలో తిండిలేకుండా ఎవరూ పస్తులుండకూడదనే ఉద్దేశంతో 9 వేల కోట్ల రూపాయల విలువైన 25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పేదలకు ఉచితంగా పంపిణీ చేసిన ఘనత మోదీగారిదేనని అన్నారు.

# లక్ష్యం నెరవేరింది.. అందుకే రూ.2వేల నోటు ఉపసంహరించుకున్నాం

ముంబాయి రూ.2వేల నోట్లు ఉపసంహరణపై ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము అనుకున్న లక్ష్యం నెరవేరిందంటూ పేర్కొన్నారు. పెద్దనోట్ల రద్దు తర్వాత ఉపశమనం కోసమే రూ.2వేల నోటు తీసుకువచ్చామని.. ఇప్పుడు ఆ లక్ష్యం నెరవేరింది.. అందుకే ఉపసంహరించుకుంటున్నామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. రూ.2వేల స్థానంలో ఇప్పుడు సరిపడా నోట్లు ఉన్నాయన్నారు. భవిష్యత్లో వెయ్యి నోటు తెచ్చే యోచన కూడా లేదని శక్తికాంత దాస్ తెలిపారు. ఈలోగా ఎన్ని నోట్ల మార్పిడి, డిపాజిట్లు జరుగుతున్నాయో బ్యాంక్లు ఆర్బీఐకి చెప్పాల్సిందేని శక్తికాంత దాస్ స్పష్టంచేశారు. ఈ మేరకు సోమవారం మీడియాతో మాట్లాడారు. 50వేల విలువ దాటిన నోట్ల మార్పిడి, డిపాజిట్కి పాన్కార్డ్ తప్పనిసరని శక్తికాంతదాస్ తెలిపారు. నోట్ల మార్పిడి వ్యవహారంలో ఆర్బీఐ జోక్యం చేసుకోదన్నారు. ఇతర ఏజెన్సీల ప్రమేయంతో ఆర్బీఐకి సంబంధం లేదని స్పష్టంచేశారు. సెప్టెంబర్ 30లోపు అన్ని నోట్లు వెనక్కి వస్తాయని ఆశిస్తున్నామని.. ఒకవేళ రాకపోతే ఏం చెయ్యాలనేది అప్పుడు ఆలోచన చేస్తామని శక్తికాంత దాస్ వెల్లడించారు.రూ.2,000 నోట్ల మార్పిడికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే బ్యాంకులకు సూచించామని శక్తికాంత దాస్ చెప్పారు. ఖీఃఎ క్లీన్ నోట్ పాలసీలో భాగంగా రూ. 2,000 నోటును చెలామణి నుంచి ఉపసంహరించుకున్నామని.. రూ. 2,000 నోట్లను మార్చుకోవడంలో లేదా డిపాజిట్ చేయడంలో ప్రజలు ఎదుర్కొనే అన్ని ఇబ్బందులకు తాము సున్నితంగా వ్యవహరిస్తామన్నారు. విదేశాలలో ఉన్న భారతీయులతో సహా ప్రతి ఒక్కరికీ హామీ ఇస్తున్నాని ప్రకటించారు. భారత కరెన్సీ నిర్వహణ వ్యవస్థ చాలా పటిష్టంగా ఉందని, రూ.2000 నోట్ల ఉపసంహరణ ప్రభావం ఆర్థిక వ్యవస్థపై తక్కువగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.సెంట్రల్ బ్యాంక్ వద్ద ఇప్పటికే ముద్రించిన నోట్లు తగిన పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని, ఇంతకుముందు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం రూ. రెండు వేల నోట్లను మార్చుకోవచ్చని శక్తికాంతదాస్ పేర్కొన్నారు.

# కర్నాటక అసెంబ్లీలో తొలిరోజే చిత్రవిచిత్రమైన దృశ్యాలు

బెంగళూరు కర్నాటక అసెంబ్లీలో తొలిరోజే చిత్రవిచిత్రమైన దృశ్యాలు కన్పించాయి. కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విధానసౌద ప్రాంగణాన్ని గోమూత్రంతో శుద్ధి చేశారు. ఆ తరువాతే అసెంబ్లీ హాల్లోకి ప్రవేశించారు. గత బీజేపీ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, అందుకే అసెంబ్లీని శుద్ధి చేసినట్టు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. ఇకపోతే.. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అందరితో సరదాగా గడిపారు. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలతో ఆయన ముచ్చటించారు. మాజీ సీఎం బస్వరాజ్ బొమ్మై సహా తదితరులతో కలిసి సెల్ఫీ దిగారు. అసెంబ్లీకి వచ్చే ముందు డీకే శివకుమార్ బీజేపీ సీనియర్ నేత ఎస్ఎం కృష్ణ దంపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఎస్ఎం కృష్ణ ఆయనకు దగ్గరి బంధువు. డీకే కూతురిని ఎస్ఎం కృష్ణ మనవడు పెళ్లాడారు. అసెంబ్లీలో తొలిరోజు కొత్త ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం జరిగింది.ఇదిలాఉంటే.. ప్రభుత్వం ఏర్పడిన ఆదిలోనే ఓ ప్రభుత్వ ఉద్యోగికి షాక్ ఇచ్చారు సీఎం సిద్ధరామయ్య. ఉచిత పథకాలను విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన టీచర్ను.. సస్పెండ్ చేశారు. ఆ టీచర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన 24 గంటల్లోనే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. సంతానమూర్తి అనే టీచర్.. ఉచిత పథకాలను విమర్శిస్తూ పోస్టులుపెట్టారు. ఉచిత పథకాల వల్ల రాష్ట్రంపై అధిక భారం పడుతోందని కామెంట్ చేశారు. గతంలో సిద్ధరామయ్య హయాంలో రూ.2.42 లక్షల కోట్లకు అప్పు పెరిగిందని ట్వీట్ చేశారు. కర్ణాటకలో గత సీఎంల హయాంలో ఉన్న అప్పులనూ ప్రస్తావించారు సదరు టీచర్.

# జపొరిజియాకు మళ్లీ పవర్ కట్.. పరిస్థితి అత్యంత క్లిష్టం: ఐఏఈఏ

కీవ్: జపొరిజియా న్యూక్లియర్ ప్లాంట్.. యూరోప్లోనే అతిపెద్ద న్యూక్లియర్ పవర్ ప్లాంట్. ప్రస్తుతం ఆ ప్లాంట్ రష్యా దళాలు ఆధీనంలో ఉంది. అయితే ఆ ప్లాంట్కు మళ్లీ విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఆ ప్లాంట్ వద్ద పరిస్థితి భయానకంగా ఉందని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ రాఫేల్ గ్రోసి తెలిపారు. ప్రస్తుతం ఆ ప్లాంట్ను తాత్కాలిక డీజిల్ జనరేటర్లతో నడిపిస్తున్నారు. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం మొదలైన తర్వాత జపొరిజియా అణు కేంద్రంపై పలుమార్లు దాడి జరిగింది. అక్కడ ఉద్యోగులు మాత్రం ఉక్రెయిన్ వాసులు. కానీ ఆ ప్లాంట్ మాత్రం రష్యా సైన్యం ఆధీనంలో ఉంది.ఆ ప్లాంట్కు బయట నుంచి సరఫరా నిలిచిపోవడం వల్ల .. న్యూక్లియర్ సేఫ్టీ కొంత ఆందోళన కలిగిస్తున్నట్లు ఐఏఈఏ చీఫ్ తెలిపారు. ఆ అణు కేంద్రాన్ని రక్షించుకోవాలని, ఇలాంటి పరిస్థితి కొనసాగడం కరెక్టు కాదన్నారు. కానీ రష్యా మాత్రం ప్లాంట్ గురించి మరో కామెంట్ చేసింది. జపొరిజియా ప్లాంట్ వద్ద రేడియేషన్ నార్మల్ స్థాయిలో ఉన్నట్లు టెలిగ్రామ్లో పోస్టు చేశారు. ఉక్రెయిన్పై రష్యా అటాక్ మొదలైన తర్వాత ఏడోసారి ఆ ప్లాంట్ వద్ద బ్లాకౌట్ అయినట్లు అధికారులు చెప్పారు.



# హత్య చేసింది మోహన్ రెడ్డి

కనిగిరి ప్రకాశం జిల్లాలో తీవ్ర కలకలం రేపిన వివాహిత రాధ మర్డర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. గూగుల్ టేక్ అవుట్ ఆధారంగా హంతకుడిని పట్టేశారు పోలీసులు. వెలిగండ్ల మండలం జిల్లెల పాడులో జరిగిన రాధ హత్య కేసులో కీలక ఆధారాలు సేకరించారు పోలీసులు. భార్య రాధపై అనుమానంతో పక్కా ప్లాన్తో భర్త మోహన్ రెడ్డే హత్య చేసినట్లు అనుమానించారు పోలీసులు. ఆ దిశగా విచారించగా.. అసలు కథ బయటకొచ్చింది. విచారణలో హత్య జరిగిన సమయంలో తాను కనిగిరిలో లేనని, హైదరాబాద్లో ఉన్నట్లు భర్త మోహన్ రెడ్డి అబద్ధం చెప్పినట్లు గుర్తించారు. గూగుల్ టేక్ అవుట్ ద్వారా మోహన్ రెడ్డి కనిగిరిలోనే ఉన్నట్టు గుర్తించారు.దాని ఆధారంగా పోలీసులు తమదైన శైలిలో విచారించగా.. అసలు నిజం బయటపడింది. పోలీసుల విచారణలో ఈ హత్య చేసింది తాను ఒక్కడినే అని మోహన్ రెడ్డి ఒప్పుకున్నాడు.

# దశ మూలాలు కలిగిన ఈ ఆయుర్వేద ఔషధం మీ శరీరానికి ఎలాంటి అద్భుతాలు చేస్తుందో తెలుసా?



శమూల, పది ఎండిన మూలాల మిశ్రమం, వివిధ ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగించే పురాతన ఆయుర్వేద సూత్రం. రూట్ మిశ్రమం చాలా సంవత్సరాలుగా ఆయుర్వేదంలో ఉపయోగించిన పది వేర్వేరు మొక్కలను కలిగి ఉంటుంది. నరాలు, ఎముకలు, కండరాలు మరియు కీళ్లకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు, ఆయుర్వేద సూత్రీకరణలో శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ మరియు అనాల్జేసిక్ లక్షణాలు ఉన్నాయి.అనేక ఆయుర్వేద ఔషధాల తయారీలో ఉపయోగించే చాలా సాధారణ పాలీహెర్బల్ కలయిక, దశమూలాను రక్తహీనత చికిత్సలో ఉపయోగిస్తారు. డెలివరీ తర్వాత తల్లి సంరక్షణ, జలుబు, దగ్గు, జీర్ణ రుగ్మతలు మొదలైనవి. ఇతర ఆయుర్వేద మందులతో కలిపి వాడటమే కాకుండా, ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి మీ మస్క్యులోస్కెలెటల్ వ్యవస్థకు సంబంధించిన ఇన్ఫ్లమేటరీ వ్యాధులు మరియు బాధాకరమైన రుగ్మతలకు చికిత్స చేయడానికి దశమూలను ఉపయోగించవచ్చు. ఈ వ్యాసంలో దశముల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి మీరు తెలుసుకోవచ్చు.మైగ్రేన్‌లను తగ్గిస్తుందికొన్ని అధ్యయనాల ప్రకారం, మైగ్రేన్ దాడుల నుండి ఉపశమనం అందించడానికి దసములా సహాయపడుతుందని నొక్కి చెప్పబడింది. మూలాల మిశ్రమం అనాల్జేసిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. మైగ్రేన్ తలనొప్పి వల్ల వచ్చే నొప్పిని తగ్గించడంలో ఇది పనిచేస్తుంది.దీన్ని గ్రీన్ టీలో కలుపుకుంటే రోగ నిరోధక శక్తి చాలా రెట్లు పెరుగుతుంది, రోగాలు రావు అదేంటో తెలుసా? దీన్ని గ్రీన్ టీలో కలుపుకుంటే రోగ నిరోధక శక్తి చాలా రెట్లు పెరుగుతుంది, రోగాలు రావు అదేంటో తెలుసా?శ్వాసకోశ సమస్యలను నివారిస్తుందిదశములా శ్వాసకోశ వ్యాధులను నివారించడానికి మరియు తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది ఛాతీ మరియు శ్వాసకోశ వాపును తగ్గించడం ద్వారా సహాయపడుతుంది. ఇది ఆస్తమా మరియు కోరింత దగ్గును నివారిస్తుంది. నెయ్యితో దశమూలాన్ని తీసుకోవడం శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.మీరు నిద్ర లేచిన వెంటనే కడుపు నొప్పిగా ఉందా? అయితే జాగ్రత్త వహించండిమీరు నిద్ర లేచిన వెంటనే కడుపు నొప్పిగా ఉందా? అయితే జాగ్రత్త వహించండిజీర్ణక్రియను సులభతరం చేస్తుందివివిధ జీర్ణ సమస్యలు మరియు గ్యాస్ ఏర్పడటానికి దశమూల ఒక అద్భుతమైన నివారణ. ఆయుర్వేద ఔషధం మీ ప్రేగులను ఉపశమనానికి మరియు ఉపశమనానికి సహాయపడుతుంది. దశములలోని పాతాళ మలబద్ధకం మరియు జీర్ణక్రియను ఉత్తేజపరిచేది మరియు శరీరంలో చల్లదనాన్ని అందించడంలో సహాయపడుతుంది. కాంపారి జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది.మీ శరీరానికి గ్లూకోజ్ ఎందుకు ముఖ్యమో మీకు తెలుసా? మధుమేహానికి దీనికి సంబంధం ఏమిటి?మీ శరీరానికి గ్లూకోజ్ ఎందుకు ముఖ్యమో మీకు తెలుసా? మధుమేహానికి దీనికి సంబంధం ఏమిటి?జ్వరానికి చికిత్స చేస్తుందిఇది యాంటిపైరేటిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. పది మూలాల ఆయుర్వేద సమ్మేళనం మితమైన మరియు అధిక జ్వరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మీ శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది. అగ్నిమంత, కంబారి మరియు బిల్వ జ్వరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.గౌట్ ను దూరం చేస్తుందిగౌట్ ను దూరం చేస్తుందిగౌట్ వల్ల కలిగే మంట మరియు నొప్పికి ఇది అద్భుతమైన నివారణ. దసములా అనాల్జేసిక్ లేదా పెయిన్ కిల్లింగ్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది గౌట్ మరియు రుమటాయిడ్ ఆర్థరైటిస్ చికిత్సకు యాంటీ-రుమాటిక్ మరియు యాంటీ-రుమాటిక్ లక్షణాలను కలిగి ఉంది.మూత్ర ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందిఆయుర్వేదం ప్రకారం, దశములా వడ దోషాన్ని తగ్గించడంలో మరియు దాని తీవ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది. పెద్దప్రేగు, మూత్రాశయం, కటి మరియు మూత్రపిండాలు వంటి రుమాటిక్ ప్రాంతాల పనితీరును మెరుగుపరచడం ద్వారా, ఆయుర్వేద ఔషధం మూత్ర ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు మూత్రపిండాల నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుందిశారీరక బలం మరియు రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో దశమూలాలు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని ఆయుర్వేద అభ్యాసకులు అభిప్రాయపడుతున్నారు. ప్రసవం తర్వాత కొత్త తల్లులకు ఇది సిఫార్సు చేయడానికి ఇది ప్రధాన కారణాలలో ఒకటి.ఇతర ఆరోగ్య ప్రయోజనాలుపైన పేర్కొన్న ఆరోగ్య ప్రయోజనాలే కాకుండా, అజీర్ణం, రుచి కోల్పోవడం, ఫిస్టులా, కామెర్లు, వాంతులు, రక్తహీనత, కాలేయ వ్యాధులు, మూలవ్యాధి, మూత్ర నాళాల పరిస్థితులు, చర్మ వ్యాధులు మరియు దగ్గు చికిత్సకు తాసములా ఉపయోగించబడుతుంది. సాధారణ ఆరోగ్య టానిక్‌గా ఉపయోగించబడుతుంది. గర్భం మరియు గర్భంతో సమస్యలు ఉన్న మహిళలకు దశముల సిఫార్సు చేయబడింది. ఇది జీర్ణక్రియ, కార్మినేటివ్, యాంటీ ఫ్లాట్యులెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు అనాల్జేసిక్ లక్షణాల కారణంగా ఆయుర్వేద వైద్యంలో కూడా ఉపయోగించబడుతుంది. కొన్ని అధ్యయనాలు తాసములా పీరియడ్స్, కండరాల తిమ్మిరి మరియు నడుము నొప్పిని నియంత్రించడానికి ఉపయోగించవచ్చని చూపిస్తున్నాయి.దసముల సైడ్ ఎఫెక్ట్స్బర్నింగ్ సంచలనంకడుపు సమస్యలుహేమోరాయిడ్స్మలబద్ధకంమధుమేహ వ్యాధిగ్రస్తులు తాసములను తీసుకోకూడదు, ఎందుకంటే ఇది మంట, కళ్ళ మంటలు మరియు వేడి ఫ్లష్‌లను కలిగిస్తుంది.అల్లోపతి మందులతో తీసుకోవడం మానుకోండి.గమనిక: మీ రోజువారీ ఆహారంలో ఆయుర్వేద ఔషధాన్ని చేర్చుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# ఈ కూరగాయలు సహజంగా మీ రక్తంలో చక్కెరను తగ్గించగలవని మీకు తెలుసా?



నేడు ప్రపంచవ్యాప్తంగా చిన్నపిల్లల నుంచి యువకుల వరకు అందరినీ వేధించే వ్యాధిగా మధుమేహం మారిపోయింది. భారతదేశంలో మధుమేహంతో బాధపడే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. రక్తంలో చక్కెరను నియంత్రించే ప్రయాణంలో ఆహారం చాలా ముఖ్యమైన భాగం.రక్తంలో చక్కెరను నిర్ణయించడంలో బరువు, జన్యుశాస్త్రం, ఒత్తిడి మరియు కార్యాచరణ వంటి ఇతర అంశాలు పాత్ర పోషిస్తుండగా, కఠినమైన మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం రక్తంలో చక్కెరను నియంత్రణలో ఉంచడంలో సహాయపడుతుంది. కొన్ని కూరగాయలలో సహజసిద్ధమైన రక్తంలో చక్కెర నియంత్రణ గుణాలు ఉంటాయి. ఈ పోస్ట్‌లో, ఏ కూరగాయలు సహజంగా చక్కెరను నియంత్రించవచ్చో చూద్దాం.గుమ్మడికాయఇరాన్ మరియు మెక్సికో వంటి దేశాలలో, గుమ్మడికాయ మరియు దాని గింజలు మధుమేహానికి సాంప్రదాయ ఔషధంగా ఉపయోగిస్తారు. గుమ్మడికాయ మరియు దాని గింజలు ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నందున రక్తంలో చక్కెరను నియంత్రించడంలో మంచివి. ఇటీవలి అధ్యయనం ప్రకారం, గుమ్మడికాయ పొడులు మరియు పదార్ధాలు జంతువులు మరియు మానవులలో రక్తంలో చక్కెర స్థాయిలను సమర్థవంతంగా తగ్గిస్తాయి.మీ శరీరానికి గ్లూకోజ్ ఎందుకు ముఖ్యమో మీకు తెలుసా? మధుమేహానికి దీనికి సంబంధం ఏమిటి?మీ శరీరానికి గ్లూకోజ్ ఎందుకు ముఖ్యమో మీకు తెలుసా? మధుమేహానికి దీనికి సంబంధం ఏమిటి?బ్రోకలీబ్రోకలీలో సల్ఫోరాఫేన్ అనే మొక్క సమ్మేళనం ఉంటుంది, ఇది నమలడం లేదా తరిగినప్పుడు ఏర్పడుతుంది. ఈ సమ్మేళనం రక్తంలో చక్కెరను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సల్ఫోరాఫేన్‌లో పుష్కలంగా ఉన్న బ్రోకలీ గణనీయమైన యాంటీ-డయాబెటిక్ ప్రభావాలను కలిగి ఉందని పోషకాలపై ప్రచురించిన పరిశోధన చూపిస్తుంది. ఇది రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది, ఆక్సీకరణ ఒత్తిడిని ప్రేరేపిస్తుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. మీ బ్లడ్ షుగర్ లెవెల్ అదుపులో ఉండాలంటే ఈ ఒక్కటి తినండి చాలు...!మీ బ్లడ్ షుగర్ లెవెల్ అదుపులో ఉండాలంటే ఈ ఒక్కటి తినండి చాలు...!బెండకాయెండకాయఉసిరిలో రక్తంలో చక్కెరను తగ్గించే ఫ్లేవనాయిడ్లు మరియు పాలీశాకరైడ్స్ వంటి సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. టర్కీ వంటి దేశాల్లో మెంతి గింజలను మధుమేహ చికిత్సకు ఉపయోగిస్తారు. ఉసిరి సమ్మేళనాలతో లోడ్ చేయబడింది, ఇవి బలమైన యాంటీ-డయాబెటిక్ ప్రభావాన్ని కలిగి ఉంటాయి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను విజయవంతంగా తగ్గించగలవు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యం మెరుగుపడాలంటే ఈ పండ్లు తినాల్సిందే.. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యం మెరుగుపడాలంటే ఈ పండ్లు తినాల్సిందే..పాలకూరబచ్చలికూరలో అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి, ఒక కప్పు బచ్చలికూరలో 5 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. బచ్చలికూరలో కాల్షియం, మెగ్నీషియం మరియు పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి, ఇవన్నీ రక్తపోటు స్థాయిలను తగ్గిస్తాయి మరియు రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడే ఫైబర్ యొక్క మంచి మూలం. ఫైబర్, ప్రోటీన్ మరియు మినరల్స్ అనే మూడు అద్భుతమైన భాగాలు ఇన్సులిన్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి మరియు శరీరానికి మరింత పోషణను అందించడంలో సహాయపడతాయి.వెల్లుల్లిరక్తంలో చక్కెరను నియంత్రించే శక్తి వెల్లుల్లికి ఉంది. వెల్లుల్లి తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ తగ్గుతుందని నివేదికలు చూపిస్తున్నాయి, అంటే మీరు తిననప్పుడు మీ రక్తంలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఉల్లిపాయలు రక్తంలో చక్కెర స్థాయిలను సానుకూలంగా ప్రభావితం చేస్తాయని ఇలాంటి అధ్యయనాలు సూచిస్తున్నాయి. వెల్లుల్లిలో కార్బోహైడ్రేట్లు ఉండవు మరియు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు కాబట్టి రక్తంలో చక్కెరను నియంత్రించడానికి వెల్లుల్లి ఒక అద్భుతమైన ఆహారం.కాలీఫ్లవర్ క్యాలీఫ్లవర్ వంటి క్రూసిఫెరస్ కూరగాయలు గ్లైసెమిక్ ఇండెక్స్ పరంగా మరింత ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ కూరగాయలు తరచుగా గుండె-ఆరోగ్యకరమైన మరియు క్యాన్సర్ నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి, చాలా మందికి వారి మధుమేహ నిర్వహణ సామర్థ్యం గురించి తెలియదు.

# నవయవ్వనం కావాలంటే ఎండుద్రాక్ష తినాల్సిందే!



ఎండు ద్రాక్ష ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మంచి పోషకాలు ఉన్న ఆహార పదార్థాల్లో ఎండు ద్రాక్షలు ఒకటి. ఎండు ద్రాక్షల్లో అధిక స్థాయిల్లో ఐరన్ ఉంటుంది. ఆహార పదార్థాల్లో ముఖ్యంగా స్వీట్లలో వీటి వాడకం ఎక్కువగా ఉంటుంది. ఎండు ద్రాక్షలు కేవలం రుచికి మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రధాయినిగా కూడా వాడతారు. ఎండుద్రాక్షలు రోజంతా త్వరగా మరియు సరళమైన చిరుతిండిని తయారు చేస్తాయి. ప్రజలు వాటిని పెరుగు లేదా తృణధాన్యాల కోసం అగ్రగామిగా ఉపయోగించవచ్చు. వాటిని కాల్చిన వస్తువులు, ట్రయిల్ మిక్స్ మరియు గ్రానోలా వంటి అనేక ఇతర ఉత్పత్తులలో కూడా చేర్చవచ్చు.ఎండుద్రాక్ష వల్ల లాభాలు:జీర్ణక్రియలో సహాయం:ఎండుద్రాక్ష జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఎండుద్రాక్షలో ఉపయోగకరమైన కరిగే ఫైబర్స్ ఉంటాయి. ఇవి శరీరాన్ని మలానికి అందిస్తాయి మరియు పేగుల ద్వారా సులభంగా వెళ్ళడానికి సహాయపడతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో మరియు క్రమబద్ధతను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.రక్తహీనతను నివారిస్తాయి:రక్తహీనతను నివారించడంలో ఎండుద్రాక్ష ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఎర్ర రక్త కణాలను తయారు చేయడానికి మరియు శరీరమంతా ఆక్సిజన్‌ను తీసుకువెళ్లడానికి అవసరమైన ఐరన్, కాపర్ మరియు విటమిన్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి.ఎసిడిటీని నివారిస్తుంది:ఎండుద్రాక్షలో ఐరన్, కాపర్, మెగ్నీషియం మరియు పొటాషియం వంటి ప్రయోజనకరమైన ఖనిజాలు గణనీయమైన మొత్తంలో ఉంటాయి. ఇవి జూఊ స్కేల్‌లోని ఆల్కలీన్ లేదా ప్రాథమిక ఖనిజాలు మరియు కడుపులో ఆమ్లత స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి.గుండె జబ్బుల ప్రమాద కారకాలు తగ్గిస్తాయి:ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తినడం వల్ల ఇతర స్నాక్స్‌తో పోల్చినప్పుడు రక్తపోటు రేటు వంటి హృదయనాళ ప్రమాద కారకాలను తగ్గించవచ్చు. ఎందుకంటే ఎండుద్రాక్ష తక్కువ సోడియం ఆహారం, ఇందులో పొటాషియం యొక్క మంచి మూలం కూడా ఉంటుంది. ఇది రక్త నాళాలు విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది.క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది:ఎండుద్రాక్ష యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలకు కూడా మంచి మూలం. ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు చాలా అవసరం. ఎందుకంటే అవి శరీరాన్ని ఆక్సీకరణ నష్టం మరియు ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించగలవు. ఆక్సీకరణ నష్టం మరియు ఫ్రీ రాడికల్స్ అనేక రకాల క్యాన్సర్, కణితి పెరుగుదల మరియు వృద్ధాప్యంలో ప్రమాద కారకాలు.కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది:ఎండుద్రాక్షలో పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లు కళ్లలోని కణాలను ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుండి కాపాడతాయి. ఇది వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత మరియు కంటిశుక్లం వంటి కంటి రుగ్మతల నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడుతుంది.చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వృద్ధాప్య కణాల నుండి నష్టాన్ని నిరోధించవచ్చు. ఎండుద్రాక్షలో విటమిన్ సి, సెలీనియం మరియు జింక్ వంటి విలువైన పోషకాలు కూడా ఉన్నాయి. ఈ పోషకాలు మరియు యాంటీఆక్సిడెంట్ల కలయిక మంచి చర్మ ఆరోగ్యాన్ని సృష్టించడంపై దృష్టి సారించే ఆహారంలో సహాయకరంగా ఉండవచ్చు.రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది:స్నాక్స్ తినడంతో పోలిస్తే, క్రమం తప్పకుండా ఎండుద్రాక్ష తినడం ఒక వ్యక్తి యొక్క రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. తాజా పండ్ల కంటే ఎండుద్రాక్షలో ఎక్కువ మొత్తంలో చక్కెరలు ఉన్నప్పటికీ, ప్రాసెస్ చేసిన స్నాక్స్‌తో పోలిస్తే ఎండుద్రాక్ష తీసుకోవడం హిమోగ్లోబిన్ జీ1ఇ తగ్గుతుంది. ఇది రక్తంలో చక్కెర నిర్వహణకు గుర్తుగా ఉంటుంది.ఎండుద్రాక్ష తినడం వల్ల ప్రమాదాలు ఉన్నాయా?ఎండుద్రాక్షలతో చాలా లాభాలు ఉన్నప్పటికీ.. వాటిని తక్కువ మొత్తంలో మాత్రమే తినాలి. అతి ఎందులోనూ పనికి రాదన్నది గుర్తుంచుకోవాలి. ఎండుద్రాక్ష సాధారణంగా ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, కొన్ని సార్లు ఎండుద్రాక్ష ఉత్తమ చిరుతిండిగా ఉండకపోవచ్చు. కేలరీలను తగ్గించుకోవాలని చూస్తున్న వ్యక్తులు అధిక మొత్తంలో ఎండుద్రాక్ష తినకపోవడం మంచిదని వైద్యులు సూచిస్తారు. ఒంట్లో ఉండే ఎక్కువ మొత్తంలోని ఫైబర్ తిమ్మిరి, గ్యాస్ మరియు ఉబ్బరం వంటి జీర్ణశయాంతర కలత కలిగించవచ్చు. కొంతమందికి అతిసారం కూడా రావచ్చు. అయినప్పటికీ, ఇది అధిక మొత్తంలో ఫైబర్ కలిగి లేనందున, ఇది గణనీయమైన మొత్తంలో ఎండుద్రాక్షలను తినడం వల్ల మాత్రమే ఫలితాన్నిస్తుందని గమనించడం ముఖ్యం.ఎండుద్రాక్ష యొక్క పోషణకేలరీలు - 129ప్రోటీన్ - 1.42 గ్రాకొవ్వులు - 0.11 గ్రాకార్బోహైడ్రేట్లు - 34.11 గ్రాచక్కెరలు - 28.03 గ్రాడైటరీ ఫైబర్ - 1.9 గ్రావిటమిన్ సి - 1 మిల్లీగ్రాము (మి.గ్రా)కాల్షియం - 27 మి.గ్రాఐరన్ - 0.77 మి.గ్రామెగ్నీషియం - 15 మి.గ్రాపొటాషియం - 320 మి.గ్రాపాస్ఫరస్ - 42 మి.గ్రాసోడియం - 11 మి.గ్రాఇతర డ్రై ఫ్రూట్స్ తో పోలిస్తే ఎండుద్రాక్షలో చాలా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు, మరియు ఫినాల్ కంటెంట్ ఉంటుంది. ప్రత్యేకించి, ఎండుద్రాక్షలు ఫ్లేవనాల్ గ్లైకోసైడ్‌లు మరియు ఫినోలిక్ యాసిడ్‌లు అని పిలువబడే యాంటీఆక్సిడెంట్‌లకు మంచి మూలం. మరియు వాటి ాఖీంఅ విలువ సుమారు 3,400. ాఖీంఅ అంటే ఆక్సిజన్ రాడికల్ శోషణ సామర్థ్యం మరియు ఆహారం యొక్క యాంటీఆక్సిడెంట్ విలువను ప్రతిబింబిస్తుంది.సొంతంగా ఎండుద్రాక్షను తయారు చేసోవచ్చా?ద్రాక్ష నుండి తేమను తొలగించడమే ఎండుద్రాక్ష. ప్రామాణిక ఎండుద్రాక్షలు సాధారణంగా విత్తన రహిత ద్రాక్షతో తయారు చేస్తారు.

# చర్మంపై నిమ్మరసం వాడుతున్నారా..? ముందు ఇది తెలుసుకోండి

మొటిమలపై కొద్దిగా నిమ్మరసం రాస్తే అది పొడిబారిపోతుందని, నిమ్మకాయతో ముఖాన్ని రుద్దితే చర్మం కాంతివంతంగా మారుతుందని చాలా మంది చెప్పడం ప్రతి ఒక్కరూ వినే ఉంటారు. ఇన్ని ఉపయోగాలు ఉన్న తరచూ వాడాలని ప్రతి ఒక్కరూ అనుకుని ఉంటారు కదా. కాస్త ఆగండి.నిమ్మకాయ మంచిదే కానీ..ప్రకృతి శక్తివంతమైనది. తినడానికి లేదా త్రాగడానికి సరి అయిన పదార్థాలు మీ చర్మంపై నేరుగా ఉంచడం ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండకపోవచ్చు. బ్లాగ్‌లలో, ఇన్‌స్టాగ్రామ్, పింటెరెస్ట్ పోస్ట్‌లు, యూట్యూబ్ వీడియోల్లో చాలా పోస్టులు చూసే ఉంటారు. ముడతల నుండి తెల్లటి మచ్చల వరకు సూర్యరశ్మి నుండి మరిన్ని సమస్యలకు నిమ్మరసాన్ని ఉపయోగించమని చెప్పడం చూసే ఉంటారు. విటమిన్ సి చర్మ సంరక్షణ ఉత్పత్తులలో చాలా ముఖ్యమైనది. నిమ్మకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే చాలా సోషల్ మీడియా వేదికల్లో నిమ్మకాయ, నిమ్మరసాల ఉపయోగాల గురించి చదివినప్పుడు వాటిని అమలు చేసేటప్పుడు మాత్రం జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి.నిమ్మరసంలో అమేజింగ్ బ్యూటీ ట్రిక్స్ అండ్ టిప్స్ నిమ్మరసంలో అమేజింగ్ బ్యూటీ ట్రిక్స్ అండ్ టిప్స్ చర్మ సౌందర్యానికి నిమ్మకాయలు ఎందుకు వాడుతున్నారు?నిమ్మరసం ఆల్ఫా హైడ్రాక్సిల్ యాసిడ్‌తో సహా మీ చర్మానికి గొప్పగా అనిపించే కొన్ని లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది నిస్తేజమైన చర్మ కణాలను తొలగించి కొత్త వాటిని ఉత్పత్తి చేస్తుంది. ఇది ఒక రకమైన ఎక్స్ ఫోలియెంట్ గా పని చేస్తుంది.నిమ్మకాయల ఉపయోగాలు:× చనిపోయిన చర్మ కణాల చేరికను విచ్ఛిన్నం చేయడం ద్వారా బ్లాక్ హెడ్స్ ఏర్పడకుండా తగ్గించడంలో సహాయపడుతుంది. వాపు, ఆయిల్ ఉత్పత్తిని తగ్గించడం ద్వారా మొటిమలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. మచ్చలను తగ్గించడంలోనూ ఉపయోగకరంగా ఉంటుంది.వారికి హాని చేస్తుందినిమ్మరసం వాడటం వల్ల చర్మం చికాకుగా ఉంటుంది. అయితే అత్యంత సాధారణంగా కనిపించే ప్రతి చర్య. ఇది తేలికపాటిది కావచ్చు. కానీ సున్నితమైన చర్మం ఉన్నవారికి కూడా ఇది తీవ్రంగా ఉంటుంది. నిమ్మరసం 2జూఊ వద్ద చాలా ఆమ్లంగా ఉంటుంది కాబట్టి, ఇది మీ చర్మానికి శాశ్వత నష్టం కలిగిస్తుంది. ఇది మీ యాసిడ్ మాంటిల్ యొక్క సహజ జూఊని మార్చగలదు. ఇది చర్మపు చికాకు, హైపర్ పిగ్మెంటేషన్ కు సున్నితత్వాన్ని కలిగిస్తుంది.సహజ సిద్ధంగా ఉన్నది ఏదైనా.. దాని హాని జరగదని ఏమీ లేదు. సిట్రస్ జ్యూస్ చర్మానికి రాసుకుని ఆరు బయట సూర్య కిరణాలు పడే చోటుకు వెళ్తే.. చర్మం కాలిపోతుంది. దానిని ఫైటోఫోటోడెర్మాటిటిస్ అని అంటారు. మీరు బీచ్‌లో మార్గరీటాస్ (లేదా లైమ్ చీలికలతో కూడిన బీర్) తాగడం వల్ల దీనిని మార్గరీటా బర్న్ అని పిలుస్తారు. అందుకే విటమిన్ సి సీరమ్‌పై లేబుల్‌ని చదవండి. ఉపయోగం తర్వాత తప్పనిసరి అని ఇది ఎల్లప్పుడూ మీకు గుర్తు చేస్తుంది.నిమ్మరసం గాఢతను తగ్గించడం వల్ల దాని ద్వారా కలిగే ప్రమాదాన్ని కొంత తగ్గించవచ్చు. కానీ ఇది ఇప్పటికీ పెద్ద సమస్యలను కలిగిస్తుంది. నిమ్మరసం, ఆల్కహాల్ మరియు గ్లిజరిన్‌తో తయారు చేసిన ఇంట్లో తయారు చేసిన టోనర్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఈ టోనర్ వల్ల కెమికల్ ల్యూకోడెర్మా వస్తుంది. నిమ్మరసంతో సహా - కొన్ని రసాయన సమ్మేళనాలకు పదేపదే బహిర్గతం కావడం వల్ల వచ్చే తెల్లని మచ్చలు జీవితాంతం ఉంటాయి.నిమ్మరసాన్ని సురక్షితంగా ఎలా ఉపయోగించాలి? నిమ్మరసాన్ని వాడే ముందు మోచేతులపై కొద్దిగా రాసుకుని చూడండి. తర్వాత ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేదని నిర్ధారించుకున్న తర్వాత నిమ్మరసాన్ని ముఖానికి పెట్టుకోండి.× మీ ముఖం మీద అప్లై చేసే ముందు నిమ్మరసాన్ని రోజ్ వాటర్ లేదా తేనెతో పాటు కలపండి. ఇలా నీళ్లు, తేనె కలపడం వల్ల నిమ్మరసం గాఢత తగ్గుతుంది. కానీ అప్పటికి కూడా దాని సైడ్ ఎఫెక్ట్స్ తలెత్తే ప్రమాదం లేకపోలేదు. కాబట్టి ఆ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసే ముందు మోచేతులపై రాసుకుని, ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధారించుకున్న తర్వాత ముఖానికి పెట్టుకోవచ్చు.
× మీరు విటమిన్ సి ను ఏదైనా రూపంలో చర్మంపై అప్లై చేసుకున్న తర్వాత ాఖఈ తప్పనిసరి అని గుర్తుంచుకోండి.
× మీరు నిమ్మరసాన్ని ఎంచుకుంటే, చర్మవ్యాధి నిపుణులు తాజా నిమ్మరసాన్ని ఉపయోగించమని సిఫార్సు చేస్తారు.
ఎందుకంటే నిమ్మకాయలలో విటమిన్ సి యొక్క గాఢత ఓవర్ టైంను తగ్గిస్తుంది.చాలా తక్కువ రక్తంచాలా తక్కువ రక్తంరక్తహీనత ఉన్న వారికి డాక్టర్లు ఐరన్ మాత్రలు వేసుకోమని సూచిస్తారు. మహిళల్లో గర్భధారణ సమయంలో ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచిస్తారు. ఇలా ఐరన్ మాత్రలు వాడుతున్న వారు నిమ్మకాయలను తీసుకోవద్దని వైద్యులు చెబుతుంటారు.

# టీ20 ఫార్మాట్‌లో విరాట్ కోహ్లీ మరో రికార్డు.. అత్యధిక సెంచరీలు చేసిన మూడో క్రికెటర్‌గా గుర్తింపు



బెంగళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్ విరాట్ కోహ్లీ రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతూనే ఉన్నాడు. తాజాగా గుజరాత్ టైటాన్స్ (ఉ) టీమ్‌తో జరిగిన ఐపీఎల్ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో కోహ్లీ 101 పరుగులు రాబట్టడం ద్వారా 8వ సెంచరీ నమోదుచేసి మరో రికార్డును సొంతం చేసుకున్నాడు. టీ20 ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన మూడో బ్యాటర్‌గా మరో ముగ్గురు బ్యాటర్‌లతో కలిసి స్థానాన్ని పంచుకున్నాడు. ఇప్పటిదాకా 7 సెంచరీలతో తనతో సమంగా ఉన్న ఇంగ్లండ్ బ్యాటర్ ల్యూక్ రైట్‌ను అధిగమించాడు.టీ20 ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీల రికార్డు ప్రస్తుతం వెస్టిండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ పేరిట ఉన్నది. గేల్ టీ20 ఫార్మాట్‌లో మొత్తం 22 సెంచరీలు చేశాడు. ఆ తర్వాత 9 సెంచరీలతో పాకిస్థాన్ స్కిప్పర్ బాబా అజాం రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక ఆస్ట్రేలియా బ్యాటర్‌లు మైఖేల్ క్లింగర్, ఆరోన్ ఫించ్, డేవిడ్ వార్నర్‌లు ఎనిమిదేసి సెంచరీలు చేసి మూడో స్థానంలో ఉన్నారు. ఇప్పుడు విరాట్ కోహ్లీ వారికి జతచేరాడు.కాగా, తాజా ఐపీఎల్ సీజన్‌లో విరాట్ కోహ్లీ మొత్తం 14 మ్యాచ్‌లు ఆడి 139 స్ట్రైక్ రేట్, 53.25 సగటుతో 639 పరుగులు పిండుకున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన మూడో బ్యాటర్‌గా రికార్డుల్లో నిలిచాడు. ఇక మొత్తం టీ20 ఫార్మాట్ విషయానికి వస్తే కోహ్లీ ఇప్పటివరకు 374 మ్యాచ్‌లు ఆడి 11,965 పరుగులు చేశాడు. అందులో మొత్తం 8 సెంచరీలు ఉన్నాయి. వాటిలో 7 ఐపీఎల్ సెంచరీలు కాగా, ఒకటి అంతర్జాతీయ టీ20 సెంచరీ ఉన్నది.

# కోహ్లీని పక్కనపెట్టేసి.. గిల్‌ను మళ్లీ మెచ్చుకున్న గంగూలీ

న్యూఢిల్లీ: బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, క్రికెటర్ విరాట్ కోహ్లీ మధ్య వైరం ముగిసినట్లు లేదు. మాజీ బ్యాటర్ సౌరవ్ గంగూలీతన తాజా ట్వీట్‌లో శుభమన్ గిల్‌ను విశేషంగా మెచ్చుకున్నాడు. ఐపీఎల్‌లో ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో.. కోహ్లీ, గిల్‌లు సెంచరీలతో చెలరేగిపోయారు. ఆర్సీబీ బ్యాటర్ కోహ్లీ .. ఐపీఎల్‌ల్లో తన ఏడవ సెంచరీ నమోదు చేశాడు. అయితే చేజింగ్‌లో గిల్ కూడా రెచ్చిపోయాడు. సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో ట్వీట్ చేసిన గంగూలీ.. మ్యాచ్ విన్నింగ్ సెంచరీ కొట్టిన గిల్‌ను మరీ మరీ ప్రశంసించాడు.గిల్ ట్యాలెంట్ అద్భుతమని కోహ్లీ తన ట్వీట్‌లో మెచ్చుకున్నాడు. ఈ దేశం అద్భుతమైన ట్యాలెంట్‌ను ఉత్పత్తి చేస్తోందని, శుభమన్ గిల్.. వావ్ అని, రెండు హాఫ్స్‌లోనూ స్టన్నింగ్ ఇన్నింగ్స్ నమోదు అయ్యాయని, టోర్నమెంట్ ప్రమాణాలు అసాధారణంగా ఉన్నాయని గంగూలీ ట్వీట్ చేశాడు. ఈ సీజన్‌లో ఢిల్లీ, ఆర్సీబీ మధ్య మ్యాచ్ జరిగిన సమయంలో గంగూలీ, కోహ్లీలు హ్యాండ్‌షేక్ ఇచ్చుకోలేదు.



గంగూలీకి షేక్ హ్యాండ్ ఇవ్వాలని కోహ్లీని పాంటింగ్ కోరాడు. కానీ ఆ ఇద్దరూ షేక్‌హ్యాండ్ ఇచ్చుకోలేదు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కు కోహ్లీ! అగ్గిమీద గుగ్గిలం అవుతున్న ఆర్సీబీ ఫ్యాన్స్.. కారణం?

ఒక్క టైటిల్.. ఒకే ఒక్క ట్రోఫీ.. అంటూ ఐపీఎల్ జట్టు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అభిమానులు గత పదిహేనేళ్లుగా ఎదురు చూస్తూనే ఉన్నారు.క్యాష్ రిచ్ లీగ్ ప్రతి ఎడిషన్ ఆరంభం నుంచే "ఈసారి కప్ మనదే" అంటూ సందడి చేసే ఫ్యాన్స్‌కు ఎప్పటిలాగే ఈసారి కూడా చేదు అనుభవమే ఎదురైంది.ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఆర్సీబీ ఐపీఎల్-2023 ప్రయాణం ముగిసిపోయింది. ముఖ్యంగా ఈసారి విరాట్ కోహ్లీ వింటేజ్ కింగ్‌ను గుర్తు చేస్తూ వరుస సెంచరీలతో అలరించినా ఫలితం లేకుండా పోయింది. గుజరాత్ టైటాన్స్‌తో ఆదివారం నాటి ఆఖరి లీగ్ మ్యాచ్‌లోఆర్సీబీ ఆరు వికెట్ల తేడాతో ఓడిపోవడంతోటోర్నీ నుంచి నిష్క్రమించింది.ఈ మ్యాచ్‌లో కోహ్లీ చేసిన అజేయ సెంచరీ వృథాగా మిగిలిపోయింది. 'కేజీఎఫ్'(కోహ్లీ, గ్లెన్, ఫాఫ్) రూపంలో తమకు లభించిన ఈ ముగ్గురు ఆటగాళ్లపైనే ప్రతిసారీ ఆధారపడటం.. బౌలింగ్‌లోనూ సిరాజ్ మినహా మిగతా వాళ్లు మరీ అంతగా ఆకట్టుకోలేకపోవడం తీవ్ర ప్రభావం చూపింది.ఇక కోహ్లీకి ఆర్సీబీతో ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఐపీఎల్ ఆరంభం నుంచి అదే జట్టుకు ఆడుతున్న కింగ్.. నేటికీ బంధం కొనసాగిస్తున్నాడు. కెప్టెన్‌గానూ సేవలు అందించాడు. ఆర్సీబీ ముఖచిత్రంగా మారాడు. బ్యాటర్‌గా తనపై భారం పడితే జట్టుకు నష్టం చేకూరుతుందేమోనన్న ఆలోచనతో గతేడాది సారథ్య బాధ్యతల నుంచి వైదొలిగాడు.అయితే, క్యాష్ రిచ్ లీగ్‌లో ఎన్ని రికార్డులు సాధించినా..

శతకాల వీరుడిగా పేరొందినా.. ఒక్కసారి కూడా ఆర్సీబీ చాంపియన్‌గా నిలవలేదన్న లోటు ఇప్పటికీ అలాగే ఉండిపోయింది. తాజా సీజన్‌లోనూ అదే పునరావృతమైంది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కోహ్లీని ఉద్దేశించి చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది.గుజరాత్ చేతిలో ఆర్సీబీ ఓటమి అనంతరం.. " విరాట్ రాజధాని నగరానికి మారాల్సిన సమయం ఆసన్నమైంది" అంటూ పీటర్సన్ ట్వీట్ చేశాడు. కోహ్లీ స్వస్థలం ఢిల్లీకి చెందిన జట్టుకు ఆడాల్సిందిగా పరోక్షంగా సూచన చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు మారితేనైనా రాత మారుతుందేమోనని అభిప్రాయపడ్డాడు.అయితే, ఢిల్లీ అభిమానులకు పీటర్సన్ ట్వీట్ విపరీతంగా నచ్చేయగా.. ఆర్సీబీ ఫ్యాన్స్ మాత్రం అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. "అసలేం మాట్లాడుతున్నావు. కోహ్లీ లేని ఆర్సీబీని ఊహించను కూడా ఊహించలేం. పోయి పోయి ఢిల్లీకి మారాలా? నీ ట్వీట్‌కు అర్థం ఏమిటి?ఐపీఎల్ ఆడటం మానేసినపుడే కోహ్లీ ఆర్సీబీని వీడతాడు. లేదంటే తనకిష్టమైన ధోని సారథ్యంలోని సీఎస్‌కేకు ఆడతాడు. అంతేగానీ.. నీ చెత్త సలహాలు ఎవరికీ అవసరం లేదు" అంటూ పీటర్సన్‌ను ట్రోల్ చేస్తున్నారు.కాగా ఒక్కసారి కూడా టైటిల్ గెలవకపోయినా.. ఆర్సీబీ బ్రాండ్ వాల్యూ, ఫ్యాన్‌బేస్ మాత్రం తగ్గడం లేదు. ఇందుకు ప్రధాన కారణంగా టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక ఐపీఎల్-2023లో కోహ్లీ మొత్తంగా 14 ఇన్నింగ్స్‌లో కలిపి 639 పరుగులు చేశాడు. ఇందులో 6 అర్ధ శతకాలు, రెండు సెంచరీలు ఉన్నాయి. ఇక ఆర్సీబీ ఆరో స్థానంతో సీజన్‌ను ముగించింది.

# టీమిండియా కొత్త కిట్ స్పాన్సర్‌గా అడిడాస్

ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్ ముందు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. టీమిండియా కొత్త కిట్ స్పాన్సర్‌గా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ బ్రాండ్ అడిడాస్‌తో బీసీసీఐ ఒప్పందం కుదుర్చుకుంది.ఇప్పటి వరకు బైజూస్ సంస్థ భారత జట్టుకు కిట్‌ను స్పాన్సర్ చేస్తుండగా.. ఇకపై ఆ స్థానంలో అడిడాస్ కిట్స్‌ను అందించనుంది. ఈ విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి జై షా ట్విటర్ వేదికగా వెల్లడించారు.అడిడాస్ సుదీర్ఘకాలం పాటు భారత జట్టు కిట్ స్పాన్సర్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది. "భారత జట్టు కిట్ స్పాన్సర్‌గా అడిడాస్‌తో బీసీసీఐ ఒప్పందం కుదుర్చుకుంది. పంచంలో నెం1 స్పోర్ట్స్ గూడ్స్ సంస్థ అడిడాస్‌తో జతకట్టినందుకు చాలా సంతోషంగా ఉంది. భారత క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం" అని జైషా ట్విటర్‌లో పేర్కొన్నారు.





# ఫిట్‌నెస్ సాధించిన హేజిల్‌వుడ్.. డబ్ల్యూటీసీ ఫైనల్లో అవకాశం దక్కేనా..?



గత కొన్నాళ్లుగా గాయాలతో సతమతమవుతున్న ఆస్ట్రేలియా స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ ఫిట్‌నెస్ సాధించాడు. దాంతో, ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌ఆడేందుకు అతడికి మార్గం సుగమమైంది. ఇప్పటికే ఆసీస్ జట్టును ప్రకటించింది. మరి ఈ స్టార్ బౌలర్‌కు తుది జట్టులో చోటు దక్కుతుందా? లేదా? అనేది చూడాలి. కాలి వేళ్ల గాయం కారణంగా ఐపీఎల్ 16వ సీజన్ నుంచి హేజిల్‌వుడ్ అర్ధంతరంగా స్వదేశానికి వెళ్లిన విషయం తెలిసిందే.'ఐపీఎల్ మధ్యలోంచి హేజిల్‌వుడ్ గతవారం స్వదేశానికి వచ్చాడు. కాలి వేళ్ల గాయంతో అతను టోర్నీ నుంచి తప్పుకున్నాడు. తగినంత విశ్రాంతి తర్వాత అతను బౌలింగ్‌లో తన మునపటి వేగం అందుకున్నాడు. డబ్ల్యూటీసీ ఫైనల్, యాషెస్ సిరీస్ కోసం అతను ప్రాక్టీస్ మొదలు పెట్టాడు' అని క్రికెట్ ఆస్ట్రేలియా అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.ఈ ఏడాది జనవరిలో దక్షిణాఫ్రికాతో జరిగిన సిడ్నీ టెస్టులో హేజిల్‌వుడ్ గాయపడ్డాడు. అఖిలెస్ టెండిటైటిస్ కారణంగా అతను భారత పర్యటనకు వచ్చినా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. స్వదేశంలో జరిగిన బోర్డర్ ? గవాస్కర్ ట్రోఫీల్ టీమిండియా 2-1తో ఆసీస్‌ను చిత్తు చేసింది. దాంతో, రికార్డు స్థాయిలో నాలుగోసారి ఈ ట్రోఫీని సాధించింది.భారత్, ఆస్ట్రేలియా మధ్య ఈ ఏడాది డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది. ఇంగ్లండ్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా టెస్టు గద కోసం రెండు జట్లు హోరాహోరీగా తలపడనున్నాయి. జూన్ 7 నుంచి 11వ తేదీ వరకు ఫైనల్ ఫైట్ జరగనుంది. భారత జట్టు కీలక ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ ఐపీఎల్ 16వ సీజన్‌లో సెంచరీలు బాది ఫామ్ చాటుకున్నారు. సీనియర్ పేసర్ షమీ, సిరాజ్ పదునైన బంతులతో బ్యాటర్లకు వణుకుపుట్టిస్తున్నారు. దాంతో, రోహిత్ శర్మ సేన టెస్టు గదను సొంతం చేసుకొనేందుకు ఈసారి మంచి అవకాశం ఉంది. 2021-22లో ఫైనల్ చేరిన టీమిండియా అనూహ్యంగా న్యూజిలాండ్ చేతిలో ఓటమి పాలైన విషయం తెలిసిందే.

# పలుమార్లు స్టేడియానికి వెళ్లిన వర్షిణి! ఆ క్రికెటర్ కోసమేనా?






బుల్లితెర యాంకర్ వర్షిణి ఈ మధ్య వార్తల్లో బాగా హైలైట్ అవుతోంది.కారణం తను ఉప్పల్ స్టేడియంకు వెళ్లడం.. వెళ్లిన ప్రతిసారి ఎస్ఆర్‌హెచ్ ఓడిపోవడం. దీంతో ఎస్ఆర్‌హెచ్ అభిమానులు ఇదివరకే ఆమెను ఓ ఆటాడేసుకున్నారనుకోండి అది వేరే విషయం. అయితే ఆమె అలా పదేపదే మ్యాచ్‌కు వెళ్లడానికి ఓ బలమైన కారణం ఉందట. సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ కోసమే తను పదేపదే స్టేడియంకు వెళ్లిందంటూ ఓ వార్త వైరల్ అవుతోంది.వీరిద్దరూ ప్రేమలో పడ్డారని, ఛాన్స్ దొరికితే చాలు చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీనిపై అటు సుందర్, ఇటు వర్షిణి ఎవరూ ఇంతవరకు స్పందించలేదు. అయితే వర్షిణిని మాత్రం మళ్లీ చెడుగుడు ఆడేసుకుంటున్నారు నెటిజన్లు. సోషల్ మీడియాలో ఏ ఫోటో పోస్ట్ చేసినా క్రికెటర్ గురించే గుచ్చి గుచ్చి అడుగుతున్నారు. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో వర్షిణి గ్లామర్ ఫోటోలు షేర్ చేయగా దాని కింద అందరూ వాషింగ్టన్ సుందర్ గురించే ఆరా తీస్తున్నారు.'ఏంటి, సుందర్‌తో డేటింగ్ అంటగా..', 'బహుత్ సుందర్ హై', 'నీ డ్రెస్ చాలా బాగా వాషింగ్ చేసుకున్నావ్.. బహుత్ సుందర్ హై' అంటూ కామెంట్లతో చెలరేగిపోతున్నారు. కొందరైతే ఏకంగా క్రికెటర్‌ను పెళ్లి చేసుకోమని సలహా ఇస్తున్నారు. బుల్లితెరపై ఎంత అందాలు ఆరబోసినా రాని గుర్తింపు క్రికెటర్ భార్య అయితే వస్తుందని సలహా ఇస్తున్నారు. క్రికెటర్లను పెళ్లి చేసుకున్న సినీతారల జాబితాలో చేరిపోమని సూచిస్తున్నారు.


# ఆల్‌టైమ్ రికార్డులు బద్దలుకొట్టిన ఐపీఎల్ 2023.. ఇంకా 4 మ్యాచ్‌లు ఉండగానే..!



ఐపీఎల్ 2023లో గత సీజన్ల రికార్డులు చాలా వరకు బద్దలవుతున్నాయి. ఇంకా 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగానే పరిస్థితి ఇది. అత్యధిక వికెట్లు (చహల్), అత్యధిక సెంచరీలు (విరాట్ కోహ్లీ), అత్యధిక డకౌట్‌లు (దినేశ్ కార్తీక్), 200 పరుగులకు పైగా అత్యధిక ఛేజింగ్‌లు, ఫాస్టెస్ట్ ఫిఫ్టీ (యశస్వి జైస్వాల్)..ఇలా చెప్పుకుంటూ పోతే ఈ సీజన్‌లో బద్దలైన రికార్డులకు అంతే లేకుండా పోతుంది.నిన్న (మే 21) జరిగిన రెండు మ్యాచ్‌లతో ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. ఒకే రోజు 3 సెంచరీలు నమోదయ్యాయి. ఐపీఎల్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో ముంబై ఆటగాడు కెమారూన్ గ్రీన్.. గుజరాత్ వర్సెస్ ఆర్సీబీ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్‌లు శతక్కొట్టారు. ఈ ఐపీఎల్ రికార్డుతో పాటు నిన్నటి మ్యాచ్‌లతో మరో రికార్డు కూడా బద్దలైంది.సీజన్‌లో అత్యధిక సెంచరీల రికార్డు ఐపీఎల్ 2022 (8) పేరిట ఉండగా.. ఈ సీజన్ ఆ రికార్డును తుడిచిపెట్టింది. ఐపీఎల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 11 సెంచరీలు నమోదయ్యాయి. అలాగే విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్‌లు వ్యక్తిగతంగా మరో రికార్డును తమ ఖాతాలో వేసుకున్నారు. వీరివురు ఐపీఎల్‌లో వరుసగా రెండు సెంచరీలు చేసిన 3, 4వ ఆటగాళ్లుగా రికార్డుల్లోకెక్కారు. అంతకుముందు శిఖర్ ధవన్, జోస్ బట్లర్ ఈ ఫీట్‌ను నమోదు చేశారు.ఇదిలా ఉంటే, నిన్నటి మ్యాచ్‌లతో ఐపీఎల్ 2023 ప్లే ఆఫ్స్ బెర్తులు ఖరారైన విషయం తెలిసిందే. గుజరాత్, సీఎస్‌కే, లక్నో, ముంబై ఇండియన్స్‌లు ఫైనల్ ఫోర్‌కు చేరాయి.




# క్రికెట్ లెజెండ్ తో సూపర్ స్టార్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం జైలర్ సినిమా తో పాటు కూతురు ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వంలో 'లాల్ సలాం' అనే సినిమాలో నటిస్తున్నాడు. లాల్ సలాం సినిమాలో రజినీకాంత్ హీరోగా కాకుండా ముఖ్య పాత్రలో కనిపించబోతున్నాడు. ప్రస్తుతం అందుకు సంబంధించిన చిత్రీకరణ జరుగుతోంది.విష్ణు విశాల్ హీరోగా లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ లో రూపొందుతున్న లాల్ సలాం సినిమా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న విషయం తెల్సిందే. ముంబయి లో సినిమాకు సంబంధించిన క్రికెట్ సన్నివేశాల చిత్రీకరణ జరుపుతున్నట్లుగా తెలుస్తోంది.ఈ షెడ్యూల్ లో రజినీకాంత్ తో పాటు క్రికెట్ లెజెండ్ కపిల్ దేవ్ కూడా పాల్గొంటున్నాడు.విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం లాల్ సలాం సినిమాలో కపిల్ దేవ్ కొన్ని నిమిషాల పాటు కనిపిస్తాడట. రజినీకాంత్ మరియు కపిల్ దేవ్ కాంబోలో సన్నివేశాలు ఉంటాయని తెలుస్తోంది.సినిమాలో కపిల్ దేవ్ తన ఒరిజినల్ పాత్రలో అంటే కపిల్ దేవ్ గానే కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. సినిమా సూపర్ స్టార్.. క్రికెట్ లెజెండ్ కపిల్ దేవ్ లు ఇలా ఒకే ఫ్రేమ్ లో కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కపిల్ దేవ్ తో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్లుగా ఈ ఫోటోను షేర్ చేసిన రజినీకాంత్ స్వయంగా పేర్కొన్నాడు. క్రికెట్ లెజెండ్ అయిన కపిల్ దేవ్ గతంలో కూడా కొన్ని సినిమాల్లో గెస్ట్ గా కనిపించాడు. ఇప్పుడు లాల్ సలాం సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.



# ముంబై వీధుల్లో రాత్రిపూట అలా చేస్తే ఎలా అమ్మడు!



శత్రుఘ్నసిన్హా వారసురాలిగా బాలీవుడ్లో లాంచ్ అయిన సోనాక్షి సిన్హా కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ ల్లోనూ నటిస్తూ సత్తా చాటుతోంది. వెబ్ సిరీస్ ల ద్వారా మరింత పాపులర్ అవుతుంది. కంటెంట్ ఓరియేంటెడ్ సిరీస్ ల్లో నటిస్తూ మంచి పేరు దక్కించుకుంటుంది. ఆ మధ్య రిలీజ్ అయిన దహడ్ లో సిన్సియర్ పోలీస్ అధికారిణి పాత్రలో మెప్పించిన సంగతి తెలిసిందే.అయితే ఈసినిమా కారణంగా సోనాక్షి తల్లిదండ్రుల్ని బాగా ఇబ్బంది పెట్టిన సంఘటనని గుర్తు చేసుకుంది. యాక్షన్ చిత్రాలంటే చాలా ఇష్టం. వాటి ద్వారా చాలా కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. దహాడ్ ద్వారా బైక్ నడిపే అవకాశం వచ్చింది. అంతకు ముందే ఓబైక్ కొన్నా. అది చూసి మా అమ్మనాన్నలు బాగా కంగారు పడ్డారు. నడిపేటప్పుడు కిందపడి దెబ్బలు తగిలించుకుంటానని బాధపడేవారు. కానీ వాళ్లకి తెలియని విషయం ఏంటంటే? అదే బైక్ నేను రాత్రుళ్లు షికార్లు చేసి వచ్చేదాన్ని. ముంబై వీధుల్లో మాస్క్ ధరించి అలవోకగా తిరిగేదాన్ని. దర్శకురాలు రినూ కట్టి అయితే స్టంట్ మాస్టర్ కన్నా నేను బాగా బైక్ నడుపుతున్నాను అనేవారు. నాలో ఆ నమ్మకమే నాకు నేనుగా సొంతంగా బైక్ నడిపే సన్నివేశాలకు అవకాశం కల్పించింది.లేదంటే వాటికోసం ప్రత్యేకంగా డూప్ పెట్టాల్సి వచ్చేది. నిర్మాతలకు అదనపు భారంగా ఉండేది. తర్వాత నా గురించి ఈ విషయాలన్నీ అమ్మనాన్నలకు తెలిసి షాక్ అయ్యారు. ఇదంతా నువ్వే చేసావా? అని ఆశ్చర్యానికి గురయ్యారు.పిల్లలంటే తల్లిదండ్రులకు ఎంతప్రేమ మరోసారి నాకు అర్ధమైంది' అని తెలిపింది. ఇక అమ్మడి కెరీర్ సంంగతి చూస్తే సౌత్ లో నటించాలని ఆసక్తి చూపిస్తుంది. అయితే ఇక్కడ టేస్ట్ కి తగ్గట్టు అమ్మడు సెట్ అవ్వడం లేదు. లింగ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కానీ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా ఆశించిన ఫలితాలు సాధించలేదు.

# ఐశ్వర్యారాయ్ కి-ఊర్వశి రౌతేలాకి తేడా తెలియలేదా?



అతిలోక సందురి శ్రీదేవి తర్వాత అంత పాపులర్ అయిన అందగత్తె ఐశ్వర్యారాయ్. ఈ బ్యూటీ అందానికి మంత్ర ముగ్దులు కానిది ఎవరు? ఐసూ... ఐస్ అంటూ నిత్యం ఆమె నామ జపం యువతలో జరుగుతూనే ఉంటుంది.ఐశ్వర్యా రాయ్ సినిమాలు చేయకపోయినా? ఆ పేరు అంటేనే ఓ వైబ్రేషన్. పెళ్లైనా తర్వాత.. పిల్లలకు తల్లైన తర్వాత కాస్త అందం తరిగినట్లు అనిపించినా..బోద్దు గా కనిపించినా పాత ఐస్ ని స్మరించుకుని యువత ఎంత మంది? అలాంటి అందగత్తె విషయంలో కేన్స్ ఫోటోగ్రాఫర్లు రెడ్ కార్పెట్ వద్ద ఎలా కన్ ఫ్యూజ్ అయ్యారో తెలిస్తే! షాక్ అవుతాం.కేన్స్ ఉత్సవాల్లో భాగంగా భారతీయ భామ మణులు రెడ్ కార్పెట్ పై డిజైనర్ దుస్తుల్లో ఒదిగిపోయారు. ప్రతీ ఏడాదిలాగే ఈ సంవ్సతరం కూడా ఐశ్వర్యా రాయ్ వేడకల్లో పాల్గొంది. రెడ్ కార్పెట్ పై ఐశ్వర్య రాయ్ అందమైన వాకింగ్ తో ఆకట్టుకుంది. అయితే అంతకు ముందే ఊర్వశి రౌతేలా కూడా అదే కార్పెట్ పై హోయలు పోయింది. దీంతో ఒక్కసారిగా ఫ్రెంచ్ ఫోటోగ్రాఫర్లు ఐశ్వర్య ఐశ్వర్య అంటూ లిచే సరికి ఊర్వశికి ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థం కాలేదు.ఊర్వశి ని పట్టుకుని ఐశ్వర్య అంటున్నారేంటి? అని కంగారు పడింది. కానీ ఆ సమయంలో కామ్ గా ఉంది. తాను ఎవరు అన్నది చెప్పే ప్రయత్నం చేయలేదు. ఆ తర్వాత కాసేపటికి ఈమె ఎవరో? కొత్తగా ఉన్నారంటూ ఫోటోగ్రాఫర్లు అసలు విషయాన్ని తెలుసుకున్నారు. కేన్స్ ఉత్సవాల్లో ప్రతీ ఏడాది ఐశ్వర్యా రాయ్ రెడ్ కార్పెట్ పై తప్పక మెరుస్తుంది. ప్రత్యేక హోదాలో అక్కడికి హాజరువుతుంటుంది.డిజైనర్ దుస్తుల్లో ఐస్ మెరుపులు ఏటా సమ్ థింగ్ స్పెషల్ గా నిలుస్తాయి. ఎంతో మంది విదేశీ భామలు రెడ్ కార్పెట్ పై మెరిసినా! ఐస్ వచ్చిందంటే? ఆ వేదిక స్వరూపమే మారిపోతుంది. కేన్స్ ఉత్సవాలకే ఓ బ్రాండ్ గా నిలుస్తుంది.

# ఒకప్పటి లవర్ బాయ్.. రీ ఎంట్రీ ఇలా..

టాలీవుడ్లో ఎంతో మంది హీరోలుగా వస్తుంటారు.. వెళ్తుంటారు. కానీ అందులో కొందరు మాత్రమే సుదీర్ఘ కాలం పాటు హవాను చూపించి స్టార్లుగా ఎదుగుతుంటారు. అలాంటి వారిలో ఒకప్పటి లవర్ బాయ్ తరుణ్ ఒకడు. పక్కింటి కుర్రాడిలా తెలుగు ప్రేక్షకులను పలకరించిన అతడు.. చాలా ఏళ్ల పాటు తనదైన చిత్రాలతో సందడి చేశాడు. దీంతో ఫ్యాన్ ఫాలోయింగ్ను పెంచుకున్నాడు.చాలా ఏళ్ల పాటు తెలుగులో బోలెడన్నీ ఫ్యామిలీ చిత్రాల్లో నటించిన తరుణ్.. వరుస పరాజయాలు ఎదురు కావడంతో నెమ్మదిగా సినిమాలు చేసుకుంటూ వచ్చాడు. ఈ క్రమంలోనే 2018లో వచ్చిన 'ఇది నా లవ్ స్టోరీ' సినిమా తర్వాత కెరీర్కు బ్రేక్ ఇచ్చేశాడు. అప్పటి నుంచి అతడిపై ఎన్నో రకాల వార్తలు వైరల్ అవుతూనే ఉన్నాయి. కానీ అతడు మాత్రం బయటకు రాలేదు.తెలుగు సినీ ఇండస్ట్రీలో లేడీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువగా సంపాదించుకున్న హీరోల్లో ఒకడైన తరుణ్ రీఎంట్రీ గురించి చాలా రోజులుగా ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతూనే ఉంది. అదే సమయంలో అతడు బిగ్ బాస్ షోలోకి కూడా ఎంట్రీ ఇస్తున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటి వరకూ అలా ఏమీ జరగలేదు. దీంతో అతడి అభిమానులు నిరాశ చెబుతూనే ఉన్నారు.తాజాగా హీరో తరుణ్ తల్లి రోజా రమణి ఓ యూట్యూబ్ ఛానెల్కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందులో ఆమె తన కొడుకు పెళ్లి కెరీర్ గురించి ఎన్నో ఆసక్తికరమైన విషయాలను బయట పెట్టారు. ముఖ్యంగా అతడి పెళ్లి గురించి మాట్లాడుతూ.. 'ప్రతి తల్లి లాగే నా కొడుకుకు పెళ్లి చేయాలని ఉంది. కానీ వాడికి ఇష్టం లేదు. అందుకే ప్రయత్నాలను పెద్దగా చేయడం లేదు' అని చెప్పారు.అలాగే కెరీర్ గురించి రోజా రమణి మాట్లాడుతూ.. 'తరుణ్ ఇప్పుడు ఓ సినిమా వెబ్ సిరీస్లో నటిస్తున్నాడు. వీటితో మంచి కమ్ బ్యాక్ ఇవ్వాలని వాడు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు తరుణ్ దృష్టి మొత్తం వీటి మీదే ఉంది' అని తెలిపారు. దీంతో తరుణ్ టాలీవుడ్లోకి రీఎంట్రీ ఇస్తున్నాడని కన్ఫార్మ్ అవడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కానీ అతడు నటించే సినిమా సిరీస్ వివరాలు మాత్రం బయటకు రాలేదు.






## శ్రీ కోట ఆంజనేయ స్వామి దేవాలయంలో పౌరోహితులచే ప్రారంభమైన పూజా కార్యక్రమాలు.



ఎమ్మిగనూరు మే 22 విభారె న్యూస్.స్థానిక కోట వీధిలో ఉన్న శ్రీ కోట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ సంప్రోక్షణ, ధ్వజస్తంభ ఉపరి పీఠ కలశ స్థాపన పూజా కార్యక్రమాలు నేటి ఉదయం నుండి ప్రారంభమైనవి. ఉదయం గం.7.00 కు గోపూజ, గంగపూజ,మహాగణపతి పూజ తో ప్రారంభమై మధ్యాహ్నం 1.00గంటకు మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు. సాయంకాలం గం.4.00 కు మృత్సగ్రహణము, అంకురార్పణము, 108 ఘటములచే ధ్వజస్తంభ అభిషేకము, దీక్షా హోమము, ఉపరి పీఠ కలశ జలాధివాసము, స్వస్తి మహానీరాజనం, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. పూజ కార్యక్రమాలను బ్రహ్మశ్రీ విజయ భాస్కర శాస్త్రి ఆధ్వర్యంలో,బి.లక్ష్మీ నరసింహ శాస్త్రి, బి. విష్ణువర్ధన శాస్త్రి, బి.వి.రంగా శాస్త్రి, శ్రీధర్ స్వామి ల వేదమంత్రాల చే భక్తి పారవశ్యంతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో పలువురు దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.


## కర్నూలు-2 డిపో నుండి వేళాంగిణి మాత దర్శన యాత్రకు బస్సు సర్వీసు ప్రారంభం.




కర్నూలు మే 22 విభారె న్యూస్.ఈనెల 26వ తేదీన కర్నూలు-2 డిపో నుండి వేలాంగిణి మాత దర్శన యాత్రకు బస్సు ను ఆర్టీసీ వారు ప్రారంభిస్తున్నారు.26.05.2023 శుక్రవారం రాత్రి గం.8.00 లకు కర్నూలు బస్టాండ్ నుంచి బస్సు బయలుదేరి 27.05.2023 తేదీ మధ్యాహ్నం నాగపట్నంకు చేరుకుని అక్కడి నుండి సాయంత్రం బస్సు బయలుదేరి రాత్రికి వేలాంగిని చేరును. మరుసటి రోజు 28.05.2023 తేదీన సాయంత్రము గం.4.00 కు బస్సు బయలుదేరి 29.05.2023 తేదీ ఉదయం 9 గంటలకు బస్సు కర్నూలు చేరును. రాను పోను బస్సు చార్జీలు పెద్దలకు రు.3000 లు, పిల్లలకు రు.2000 లు చార్జీలు వసూలు చేయబడును. సర్వీస్ నెంబరు 93622 సూపర్ లగ్జరీ బస్సు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 7382871131, 9959225794.వేళాంగిణి యాత్రకు పోవువారు ఈ బస్సు సౌకర్యమును ఉపయోగించుకోగలరని కర్నూలు -2 డిపో మేనేజరు సర్దార్ హుస్సేన్ పత్రికల ద్వారా తెలియజేశారు.

## ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాలస్వామి యాదవ్

నంద్యాల మా ప్రతినిధి మే 22 విభారె న్యూస్ :- ఆత్మకూరు మార్కెట్ యార్డు చైర్మన్ గా . బాధ్యతలు చేపట్టిన వడ్ల రామాపురం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు బాలస్వామి యాదవ్ . సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఛాంబర్ లో అధికారికంగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. రైతుల సమస్యలపై నిరంతరం పనిచేసే విధంగా నాకు ఈ అవకాశం కల్పించిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు . శిల్ప చక్రపాణి రెడ్డి ఆశీస్సులతో రాజకీయంగా ముందుకెళ్లి. శ్రీశైలం నియోజకవర్గం లో బీసీ సామాజిక వర్గాన్ని ఎకం చేస్తామని తెలిపారు. . బాలస్వామి యాదవ్ కు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి రావడంతో పలువురు బీసీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.. ఈ పదవి బాధ్యతలు చేపట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డికి మరియు శిల్పా భువనేశ్వర్ రెడ్డికి శిల్పా కార్తిక్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



# డ్వాక్రా మహిళలు ఐకమత్యంతో హక్కులుసాధించుకోవాలి.




కర్నూలు, మే 22విభారె న్యూస్ : డ్వాక్రా మహిళలు ఐకమత్యంతో హక్కు లు సాధించుకోవాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి పొదుపు సంఘాలకు పిలుపు ఇచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్లోడ్వాక్రా పొదుపు సంఘాలు, ఐద్వా జిల్లా కమిటీ లు సంయుక్తంగా డ్వాక్రా సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సు నిర్వహించారు .ఈ సదస్సుకు జి. ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి హాజ రయ్యారు .సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో డి.రమాదేవి మాట్లాడుతూ జగనన్న ఆసరా పథకాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలన్నారు. నాలుగు విడతలుగా జగనన్న ఆసరా పథకాన్ని అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి విడత లో 90 లక్షల మందికి రుణ విముక్తి కల్పించింది. ప్రభుత్వం మూడో విడత లో2023 ఏప్రిల్ లో విడుదల చేసిన జగనన్న ఆసరా పథకంలో 80 లక్షల మంది సభ్యులు ఉండగా కేవలం 74 లక్షల మందికి రుణ విముక్తి కల్పించడం సరి కాదన్నారు. మిగిలిన 14 లక్షల మందికి వెంటనే ఆసరా పథకాన్ని అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు .ఓ వడ్డీ పథకాన్ని మూడు లక్షల కే పరిమితి చేయడం భావ్యం కాదని జగన్ మహిళలకు మరింత ఆసరా ఇవ్వడానికి ఈ పథకాన్ని 10 లక్షలు వరకు అమలు చేయాలనిఆమె కోరారు .పొదుపు మహిళలు బ్యాంకులో లోన్ తీసుకున్నప్పుడు బ్యాంక్ అధికారులు కచ్చితంగా డిపాజిట్ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని, పొదుపు లోన్లు తీసుకోకుండా అడ్డుపడుతున్నారని బ్యాంక్ అధికారులు ఇలాంటి వైఖరి మానుకోవాలని ఆమె కోరారు. అభయ హస్తం పథకం కలిగిన పొదుపు మహిళలకు పెన్షన్ పొందడానికి అర్హత ఉన్నా పెన్షన్లు ఇవ్వకపోవడం బాధాకరమని అర్హత కలిగిన పొదుపు సంఘాల మహిళలకు పెన్షన్లు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్పీల మెడ పై కత్తి పెట్టి పనిచేయుచుకుంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు సంఘాల సమన్వయం ,సాధికారకత కోసం ఆర్పీలను ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఆర్పీ లపై ప్రభుత్వ ఉద్యోగుల కంటే విపరీతమైన



పనిభారం పెంచి24/7 గంటలు పని చేయించుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్పీల పట్ల ప్రభుత్వం మెప్మా అధికారులు కఠిన వైఖరితో కాకుండా సానుకూలంగా ఆలోచించాలని కోరారు. ప్రభుత్వ స్కీములన్నీ అధికారులు ఆర్పి లతో చేయిస్తున్నారని అన్నారు. కానీ వారి కుటుంబ, ఆర్థిక ఇబ్బందులను జగన్ ప్రభుత్వం గమనంలోకి తీసుకోవడం లేదని ఆమె తెలిపారు. ఆర్పీల తో పొదుపు సంఘాల పని కాకుండా బయటి ప్రాంతాలకు వీళ్ళ ను పనిలో నియమించేటప్పుడు వీరికి టిఏ ఇవ్వాలని, ప్రభుత్వం అదనంగా పని చేయించు కు న్నప్పుడు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్పీలపై పని భారం తగ్గించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ సదస్సులో ఐద్వా నగర కార్యదర్శి కె. అరుణ డ్వాక్రా సంఘాల నాయకురాలు షబానా, రషీదాదేశాయ్ ,నగరంలోని పొదుపు సంఘాల సభ్యులు హాజరయ్యారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి



కర్నూలు, మే 22విభారె న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు జిల్లా నాయకులు వరమణ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు రఫీ ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు లాజరస్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు సుమన్ ను పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరుద్యోగుల సమస్యలు నేను విన్నాను నేను చూశాను నేను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకి

<u>ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి</u>


జాబ్ క్యాలెండర్ విడుదల చేసి అదే సంవత్సరంలో ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తా ఉన్న ఒక్క జాబు క్యాలెండర్ కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు కేవలం వాలంటరీలు సచివాలయ పోస్టులు మినహా రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల భర్తీ కోసం ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదని నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తే కేవలం 6000 కానిస్టేబుల్ పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చి అర్హత పరీక్ష నిర్వహించి ఇప్పటివరకు ఫిజికల్ టెస్ట్ లో నిర్వహించకపోవడంతో కానిస్టేబుల్ పరీక్షల అర్హత సాధించిన వేలాది మంది యువకులు తేల్చుకోలేక తీవ్ర ఆందోళనలో ఉన్నారని వెంటనే ఫిజికల్ టెస్టులు నిర్వహించి ఉద్యోగాలు కల్పించాలని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉపాధ్యాయ వీటి పోస్టులకి మెగా డీఎస్సీ ద్వారా 50వేల పోస్టులకి నోటిఫికేషన్ విడుదల చేసి వెంటనే భర్తీ చేయడంతో పాటు గ్రూప్ 1,2,3,4 పోస్టులకి నోటిఫికేషన్ ఇవ్వాలని అదేవిధంగా ప్రతి మండలానికి ఒక ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పోస్టును నియమించాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న గ్రామ సచివాలయాల్లో దాదాపు 20 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని కూడా వెంటనే భర్తీ చేయాలని వారి డిమాండ్ చేశారు అలా కాకుండా జగన్ కేవలం పచ్చగా ప్రకటనకే పరిమితమై నిరుద్యోగులను గాలికి వదిలేస్తే మరో సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి నిరుద్యోగుల సత్తా చూపి ఇంటికి పంపించడం ఖాయమని వారు హెచ్చరించారు.

## ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి-ఎస్ ఎఫ్ ఐ డిమాండ్



నంద్యాల మా ప్రతినిధి మే 22 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లాలో ప్రభుత్వాన్నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి అని ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిరంజన్, కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రతాప్,వినీత్ లు స్పందన కార్యక్రమంలో డీఈఓ అనురాధ గారికి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నంద్యాల పట్టణం,డోన్ మరియు నందికొట్కూరు నారాయణ విద్యాసంస్థల బ్రాంచీలు నడుస్తున్నాయని ఈ విద్యాసంస్థలన్నీ ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వం అనుమతి లేకుండానే ఈ సంవత్సరం అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతుడమే కాకుండా పాఠశాల కుండాల్సినటువంటి మౌలిక వసతులు, బలమైన తరగతి గదులు, క్రీడా మైదానం ఫైర్ సర్టిఫికెట్ అదనపు బ్రాంచీల పర్మిషన్లు లాంటివి లేకుండానే నంద్యాల జిల్లాలో ఈ విద్యాసంస్థల నడుస్తున్నాయని ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారు. అదేవిధంగా అంగట్లో అమ్మే సరుకులు పాఠశాలలో అమ్ముతున్నారు పాఠ్యపుస్తకాలు,బెల్ట్ యూనిఫామ్, మొదలైనవి వెంటనే నంద్యాల జిల్లాలోని నారాయణ విద్యాసంస్థల సర్టిఫికెట్లు పర్మిషన్లు వెరిఫికేషన్ చేసి పాఠశాల ఉండాల్సిన మౌలిక సదుపాయాలను పరిశీలించి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సినీ నటుడు శరత్ బాబు కన్నుమూత



నంద్యాల మా ప్రతినిధి మే 22 విభారె న్యూస్ :-సీనియర్ సినీ నటుడు శరత్ బాబు సోమవారం నాడు హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు మాసాలుగా అనారోగ్యంతో బెంగుళూరు, ఆ తర్వాత హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శరత్ బాబు మృత్యువుతో పోరాడి చివరకు సోమవారం మృతి చెందాడు . ఆయన వయస్సు 71 సంవత్సరాలు.. 1974లో రామరాజ్యం సినిమాలో హీరోగా పరిచయమైన శరత్ బాబు ఆ తర్వాత ఎన్నో సినిమాలలో హీరో క్యారెక్టర్ ఆర్టిస్ట, విలన్ పాత్రలు పోషించారు.ఆయన నటించిన సినిమాలు అనేకం విజయవంతం అయ్యాయి. సాగర సంగమం, స్వాతిముత్యం, గుప్పెడు మనసు, అభినందన, నోము, యమ కింకరుడు, అమరజీవి ఇలా అనేక సినిమాల్లో నటించారు. ఆయన చివరిసారిగా వకీల్ సాబ్ సినిమాలో నటించారు.. శరత్ బాబు కుటుంబం ఉత్తరప్రదేశ్ నుంచి ఆముదాలవలసకు 1950 ప్రాంతంలో తరలివచ్చారు . శరత్ బాబుకు ఏడుగురు అన్నదమ్ములు, ఆరుగురు అక్క చెల్లెలు ఉన్నారు. అన్నదమ్ముల్లో శరత్ బాబు మూడో వారు. సత్యన్నారాయణ దీక్షితులుగా పిలుచుకునే శరత్ బాబును ఆయన కుటుంబకులు సత్యం బాబుగా పిలుస్తారు. దాదాపు 5 దశాబ్దాలుగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ చిత్రాల్లో నటిస్తూ గుర్తింపు పొందిన శరత్ బాబు మృతి చెందడం ఆముదాలవలస లో విషాద ఛాయలు అలుముకున్నాయి.శరత్ బాబు అసలు పేరు సత్యనారాయణ దీక్షితులు. ఆయన శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలసలో 1951 జూలై 31న జన్మించారు. ఆయన ప్రముఖ నటి రమాప్రభను వివాహం చేసుకొన్నారు. దాదాపు 14 ఏళ్లు దాంపత్య జీవితాన్ని కొనసాగించిన వారు.. ఆ తర్వాత వ్యక్తిగత విభేదాలతో విడిపోయారు. అనంతరం స్నేహ అనే యువతిని వివాహం చేసుకొన్నారు. అయితే స్నేహతో వైవాహిక జీవితం ఎక్కువ రోజులు కొనసాగలేదు. 2011లో స్నేహ నుంచి విడాకులు తీసుకొన్నారు.

## స్పందన అర్జీదారులు సంతృప్తి చెందాల-జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్



నంద్యాల మా ప్రతినిధి మే 22 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలానీ సమూన్ స్వీకరించారు.స్పందనలోని అర్జీదారుల సమస్యలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా తెలుసుకుని నేరుగా జిల్లా కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్లి సమస్యను అధికారులు వివరించారు . . అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతగా అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలానీ సమూన్ ఆదేశించారు.

### తిరుపతి 'మాయ' మంటల మిస్టరీ వీడింది

తిరుపతి తిరుపతి శానంబట్ల మంటల మిస్టరీ వీడింది. ఈ మంటల వెనుక మాయ లేదీ ఉందని తేల్చారు పోలీసులు. ఏఎస్పీ వెంకట రావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. ఈ మంటల వెనుక మతలబు ఏంటో వివరించారు. శానంబట్ల మంటలకు కీర్తి అనే యువతే ప్రధాన కారణం అని తేల్చారు. ఆ యువతే ఈ పని చేసిందని నిర్ధారించారు. తన తల్లి ప్రవర్తన నచ్చకనే యువతి ఆ పని చేసిందట. అగ్ని ప్రమాదాలు జరిగితే ఏదో కీడుగా భావించి.. తల్లితో పాటు ఊరు వదిలి వెళ్లే అవకాశం వస్తుందని భావించి కీర్తి ఇలా చేసిందని గుర్తించారు పోలీసులు. తన తల్లి ప్రవర్తనలో మార్పు కోసమే ఇలా చేసిందట.శానంబట్లలో మొత్తం 12 అగ్ని ప్రమాద ఘటనలకు పాల్పడింది కీర్తి. అంతేకాదు.. గ్రామంలోని కొందరితో ఉన్న గొడవల కారణంగా వారి ఇళ్లల్లోనూ మంటలు పెట్టిందని గుర్తించారు. ఫోరెన్సిక్ నివేదికను చూస్తే.. మంటల వెనుక ఎలాంటి రసాయనాలు లేవని తేల్చారు. అయితే, కీర్తిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించిందని ఏఎస్పీ వెల్లడించారు. అగ్గి పెట్టెతోనే తాను మంటలు పెట్టినట్లు ఒప్పుకుంది కీర్తి. ఆమె వద్ద నుంచి రూ. 32 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు ఏఎస్పీ. ఇందులో ఎలాంటి మూఢ నమ్మకాలు లేవని స్పష్టం చేశారు ఏఎస్పీ వెంకట్రావు.చంద్రగిరి మండలంలోని ఒక గ్రామం శానంబట్ల. తిరుపతికి దాదాపు ఒక 15 కిలోమీటర్లు దూరంలో ఉండే గ్రామం. బాగా నాగరికత తెలిసిన గ్రామం. అయితే అక్కడ ఉన్నట్లుండి మంటలు రావడంతో అందరూ అవాక్కయ్యారు. అధికారులు సైతం విస్తుపోయారు. అసలేం జరుగుతుందో తెలియక జుట్టుపీక్కున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190